17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 13 ఏప్రిల్ 2024 | పేజీలు 12

## వడదెబ్బపై విస్తృతంగా
# అవగాహన కల్పించాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**
వడదెబ్బపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం వడగాలులు (హీట్ వేవ్), వేసవి యాక్షన్ ప్రణాళిక, నీటి సరఫరా, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ నేపథ్యంలో ఏం చేయాలి, ఏం చేయరాదు అనే ఐఈసి మెటీరియల్ పై అవగాహన కల్పించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అందించిన జాగ్రత్తలను అన్ని పాఠశాలలు, హాస్టల్స్ లో, విద్యాసంస్థల్లో, అంగన్వాడి కేంద్రాల్లో అతికించాలని, ఆస్పత్రులు, సిహెచ్సీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. 108, 104 వాహనాల్లో కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని, వడదెబ్బపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 11 ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉండగా, అంగన్వాడి కేంద్రాల్లో కుండలను ఏర్పాటు చేయాలని, పిల్లలకు నీరు ఇచ్చి పంపించేలా తల్లిదండ్రులకుతెలిపాలన్నారు. డిపిఎం వర్ష, ఎండ సూచనలపై

మిగతా 3లో



## 12 వేల మంది ఉద్యోగులకు
# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం
### జిల్లా ఎన్నికల అధికారి..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో ఎన్నికల విధులకు కేటాయించిన 12 వేల మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత నియోజకవర్గాల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ధర్మవరం ఆర్డీవో వెంకట శివసాయి రెడ్డి, జిల్లా ఎన్నికలకు సంబంధించిన నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా సంబంధిత అధికారులు పనిచేయాలన్నారు. పూర్తిస్థాయిలో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని తెలిపారు మాడల్ కోడ ఆఫ్ కాండక్ట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, ఫ్లయ్యింగ్ స్క్వాడ్‌లు, విఎస్‌టిలు, ఎస్ఎస్‌టి బృందాలను ఏర్పాటు చేసి ఎన్నికల సంఘం నిబంధనలు పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 18 తరువాత పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని, పైస్థాయి నుంచి కిందిస్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. సి విజిల్ ఫిర్యాదులు, సోషల్ మీడియా ఫిర్యాదులను ఎలా పరిష్కారం చేస్తున్నారు. కోడ్ ఉల్లంఘన పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. మొదలైన విషయాలను అడిగి

మిగతా 2లో

# కొలువు ఒకచోట.. నెలవు మరోచోట



తాడిపత్రి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల నియమావళికి తిలోదకాలు వదిలారు. ఏళ్లు గడుస్తున్నా పోలీస్ శాఖ పరిధిలో కొలువు ఒకచోట పనిచేసేది మరోచోట.. అన్న వైనం ఏళ్ల తరబడిగా కొనసాగుతోంది. గతంలో 'మేజర్ న్యూస్' హెచ్చరించినా వారిలో మార్పు రాలేదు. కేవలం నామమాత్రపు ఉత్తర్వులు అందించి చేతులు దులుపుకున్న వైనం మరోసారి వెలుగు చూసింది. ఆ షాడో ఉన్నతాధికారి కనుసన్నల్లో ఈ మొత్తం వ్యవహారం కొనసాగుతోందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**తాడిపత్రి రూరల్, మేజర్ న్యూస్ -**

- తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో పోలీసుల వ్యవహారం
- విధులు ఒకచోట.. పనిచేసేది మరోచోట
- ఉన్నతాధికారి కనుసన్నల్లో వ్యవహారం
- ఏళ్లు గడుస్తున్నా తాడిపత్రితో ఫెవికాల్ బంధం





### ఆ హెడ్ కానిస్టేబుళ్లపైన అంతులేని ప్రేమ

ఇందులో భాగంగా తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మీద అదే విధంగా తాడిపత్రి సబ్ డివిజన్ ఆఫీసులో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ మీద ఆయన అత్యంత ప్రేమ కురిపిస్తున్నాడు. గత 18 ఏళ్లుగా ఇక్కడే ఉంటూ ఫెవికాల్ బంధంలో కలిసిపోయారు. వీరి ఫెవికాల్ బంధం తాడపత్రితో అనుబంధంగా మారింది. ఇక్కడ వారు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయింది. వీరి అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసే వారే లేకపోవడంతో ఇష్టానుసారంగా వారి వ్యవహారం ఆ ప్రాంతంలో కొనసాగుతోంది. వీరికి పోలీస్ విభాగంలోని నిఘా విభాగంలో పనిచేసే ఓ షాడో ఉన్నతాధికారి అత్యంత ప్రేమ ఒలకబోస్తున్నాడు. ఆ ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లపై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నా వాటిని చూసి చూడనట్లు వ్యవహరిస్తూ

మిగతా 3లో



### మద్యపాన నిషేధమా.. మద్యం మాఫియానా
### ప్రజల ఆరోగ్యాలతో జగన్ రెడ్డి చెలగాటం
### ఒక్క మద్యంతోనే రూ. లక్ష కోట్ల దోపిడీ చేశాడు
### మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు

## మద్యపాన నిషేధం
# ఓ బూటకం
## ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

02

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**
దశల వారీగా మద్యపాన నిషేధం చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఆ మద్యాన్నే ఆదాయ వనరుగా మార్చుకున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం మద్యపాన నిషేధం చేస్తామని ఆరోజు చెబితే మహిళలు నమ్మి ఓట్లు వేశారన్నారు. కానీ ఆయన అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలుచేపట్టారన్నారు. 2021 లో నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వేలో కూడా ఏపీలో దాదాపు 31.4% మంది మద్యం సేవిస్తున్నారని స్పష్టం అయ్యిందన్నారు.




## కురుబలకు రుణాలు ఇచ్చి
# ఆర్థికంగా ఆదుకుంటాం
### ఎంపీ అభ్యర్థి అంబికా

- కురుబలకు రాజకీయ అవకాశం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ, పాలెగాళ్ళ రాజ్యం వద్దు ప్రజాస్వామ్యం కావాలి : బీకే పార్థసారథి
- సాగు నీరు ఇచ్చి రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు తెలిపిన కురుబలు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :**
కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదిక వద్ద కురుబ సోదరుల ఆత్మీయ సమావేశానికి వేలాదిగా తరలివచ్చిన కురుబ సోదర సోదరీమణులు.. ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథులుగా కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అనంతపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి, రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, జిల్లా జనసేన ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, కళ్యాణదుర్గం జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ గారు. ముఖ్య అతిథులకు కురుబ సోదరులు వారి సాంప్రదాయం ప్రకారం కంబలి, గొర్రెపిల్లను బాహూకరించి, గజమాలతో ఘనం గా సత్కరించారు.

మిగతా 03

## ఇంటర్ ఫలితాల్లో అక్షయ్ సాగర్ ఉత్తమ ప్రతిభ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఏపీ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాప్తాడుకు చెందిన బుడగల అక్షయ్ సాగర్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. అన్నమయ్య జిల్లాలోని కేవీ పల్లి మండలం గ్యారంపల్లి రెసిడెన్షియల్ ప్రభుత్వ జూనియర్ (ఏపీఆర్జేసీ) కళాశాలలో ఇంటర్ ఎంపీసీలో 1000కి 954 మార్కులు సాధించాడు. చదువుతోపాటు సాఫ్టబాల్ క్రీడల్లో కూడా రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తున్నాడు. తండ్రి బుడగల శ్రీనివాసులు విశాలాంధ్ర రాప్తాడు విలేఖరిగా పనిచేస్తుండగా తల్లి ఉమాదేవి టైలరింగ్ చేస్తుంది. ఒక పేదింటి బిడ్డ ప్రభుత్వ కళాశాలలో చదువుతూ మంచి మార్కులు తెచ్చుకోవడం పై పలువురు అభినందనలు తెలిపారు.

## టిడిపిని గెలిపించండి.. అభివృద్ధి అంటే చూపిస్తాం : జేసి అస్మిత్ రెడ్డి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : యాడికి మండల పరిధిలోని యాడికి రాయలచెరువు గ్రామాల్లో శుక్రవారం తాడిపత్రి టిడిపి అభ్యర్థి జేసి అస్మిత రెడ్డి ప్రచారం ముమ్మర చేశారు. టిడిపిని గెలిపించండి మరిన్ని అభివృద్ధి పథకాలు తీసుకొస్తారు చంద్రబాబునాయుడు అంటూ ఓటర్లను కోరారు ప్రతి ఒక్కరు ఓటర్లను ఆప్యాయతంగా పలకరించడం వచ్చే ఎన్నికల్లో నన్ను గెలిపించండి అంటూ జేసి అస్మిత్ రెడ్డి మహిళా ఓటర్లను వృద్ధులను కోరారు. ఈ కార్యక్రమంలో చవ్వా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రం నాయుడు, గండికోట లక్ష్మణ్ తీరం పురం నీలకంఠ, పచ్చ కృష్ణమూర్తి చౌదరి, ఏపీ ఫైబర్ నెట్వర్క్ చందు, నీలకంఠ రెడ్డి, వివిఎస్ స్కూల్ కరెస్పాండెంట్ విశ్వనాథ్, పత్తికొండ బాలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొక్కలపల్లి, పలగలపల్లి గ్రామాలలో నందమూరి వసుంధర ప్రచారం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల కేంద్రంలో ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర చిలమత్తూరు మండలం సోమగట్ట గ్రామంలోని సాయంత్రం నాలుగు గంటలకు నరసింహస్వామి దేవాలయంలో మొదట పూజ కార్యక్రమం నిర్వహించి సాయంత్రం 5 గంటల నుండి 6.30 వరకు సోమాఘట్ట గ్రామపంచాయతీ కొక్కాల పల్లి గ్రామములో ప్రచారం చేస్తారు. సాయంత్రం 6.30నుండి 7.30 గంటల వరకు పలగలపల్లి గ్రామములో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు.

## ప్రతి ఓటు కీలకమే : గుమ్మనూరు ఈశ్వర్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, ప్రతి ఓటూ కీలకమేనని మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం క్లష్టర్,యూనిట్ ఇంఛార్జులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలకు సమయం ఆసన్నమైందన్నారు. ఈ 30 రోజులు కష్టపడితే మేము ప్రజల కోసం ఐదేళ్లు కష్టపడుతామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు సముచితస్థానం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక్క ఓటు కూడా పక్కకు పోకుండా టీడీపీకే పడేలా తగిన కృషి చేయాలని కోరారు. ఈ ఎన్నికలపైనే రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలంటే గుంతకల్లులో ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి,



తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, టీడీపీ ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మాలిక్ బాషా, మాజీ కౌన్సిలర్లు టీటీ రమణారావు, మారుతి, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ,ఆర్ఆర్ రమేష్, బాలరాజు, ఓబులేసు, హమాలీ గోపాల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి బైక్ ర్యాలీలో విషాదం..

### – ఒకరు మృతి, ఒకరికి తీవ్ర, ఇద్దరికి స్వల్ప గాయాలు

**మడకశిర మేజర్ న్యూస్ :** టిడిపి ఆర్భాటంగా చేపట్టిన బైక్ ర్యాలీలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకొని ఒకరు మృతి చెందగా ముగ్గురు గాయాల పాలు కావడంతో పార్టీ శ్రేణు ల్లో విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం మడకశిర ప్రాంతం లోటిడిపి విజయాన్ని కాంక్షిస్తూ ఉమ్మడి పార్టీల అభ్యర్థి సుని ల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న లు పట్టణంలోని చంద్రమౌళేశ్వ రాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ శ్రేణులతో కూడి స్వయంగా ద్విచక్ర వాహనం నడుపుకుంటూ బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీ వెంట వెళుతున్న అమ రాపురం మండలం ఆల దపల్లి గ్రామానికి చెందిన సతీష్, అరుణ్ లు ద్విచక్ర వాహనంలో వెళుతున్న బైక్ మడకశిర పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద అదుపు తప్పి డివైడర్ ను బలంగా ఢీకొన్నారు . ఈ ఘటనలో సతీష్ (38) మృతి చెందాగా,



అరుణ్ కు రక్తస్రావంతో కూడుకొని తలకు బలమైన దెబ్బలు తగిలాయి. అటుగా వెళు న్న పలువురు 108 వాహనం ద్వారా మడకశిర ప్రభుత్వా సుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఇదిలా ఉండగా ర్యాలీలో పాల్గొని తిరిగి స్వగ్రామం గుడిబండ మండలం రాళ్ళపల్లి గ్రామానికి చెందిన అశోక్, వేంకటేశ్ ల ద్విచక్ర వాహనం రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొని గాయాల పాలు కాగా స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం ఆటోలో ఆస్పత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న నియోజక వర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి, అభ్యర్థి





సునీల్ తండ్రి మాజీ ఎమ్మెల్యే ఈరన్న హుటాహుటిన వైద్య విధాన పరిషత్ ఆసుపత్రికి వేరు వేరుగా చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యప్తు దర్యాప్తు చేపట్టారు. ర్యాలీలో పాల్గొనేందుకు అత్యుత్సాహంతో వచ్చి అందకుండా పోయాడని మృతుడు సతిష్ కుటుంబ సభ్యుల రోదనలతో ఆసుపత్రి ఆవరణమంతా మిన్నంటింది.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

### – అదనపు ఎస్పి ఆర్ విజయ్ భాస్కర్ రెడ్డి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి బుక్కరాయసముద్రం మండలంలోని పలు సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ స్టేషన్లను శుక్రవారం తనిఖీ చేశారు. బుక్కరాయ సముద్రం సి.ఐ వెంకటేశులుతో కలిసి క్రిటికల్ పోలింగ్ స్టేషన్లయిన చెన్నంపల్లి, వెంకటాపురం, కేకే అగ్రహారం గ్రామాల లో పర్యటించారు. గ్రామాల్లో ఉన్న తాజా పరిస్థితులను సమీక్షించారు. ఎలాంటి అల్లర్లు, గొడవలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సి.ఐ కు సూచించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి అక్కడున్న సౌకర్యా లు పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. నిర్భయంగా ఓటు వేయాలని కోరారు.



## ఇంటర్ ఫలితాల్లో తేజ జూనియర్ కళాశాల ప్రభంజనం..

### – ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపిసిలో టాప్ ర్యాంకులు కైవసం..
### – విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం తేజేశ్వర్ రెడ్డి, ఉమాదేవి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జూనియర్ కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే తేజ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ బైపిసి గ్రూప్ లలో టాప్ ర్యాంకులు కైవసం చేసుకుని తేజ విద్యాసంస్థల స్టామినా చాటారు. స్థానిక తేజ జూనియర్ కళాశాలలో శుక్రవారం అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం తేజేశ్వర్ రెడ్డి, ఉమాదేవి, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించింది. ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. బైపిసి విభాగంలో రమ్యశ్రీ 436/440 99 శాతం మార్కులతో మొదటి స్థానం సాధించింది. ఫాతిమా సుమయ్య 435, మానస 435 మార్కులతో ర్యాంక్ లు సాధించారు. ఎంపీసీ విభాగంలో శృతి 464/470 మార్పులతో మొదటి స్థానంలో నిలవగా , హాసిని 462, నవనీత్ కృష్ణ 462 మార్కులతో ర్యాంకు లు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, చైర్పర్సన్ ఉమాదేవి, సీఈఓ అనిల్ కుమార్, డీన్ వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ లు సాయి చైతన్య ,నేత్ర వాణి, లు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. తమ పిల్లలు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యాసంస్థల అధ్యాపక బృందాన్ని యాజమాన్య కృషిని కొనియాడారు.

### తేజ విద్యాసంస్థల ప్రోత్సాహం మరువలేనిది..
### – శృతి ఎంపీసీ టాపర్



పదవ తరగతి ఫలితాల్లో 561 మార్కులు రావడంతో తేజ విద్యాసంస్థలలో ఫ్రీ సీట్ వచ్చింది. ఇక్కడి అధ్యాపకులు మారుతి, మనోహర్, పోతురాజు, రాఘవేంద్ర వీరబాబు లు ప్రణాళిక బద్దంగా విద్యను బోధించారు. కళాశాల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, చైర్పర్సన్ ఉమాదేవి, అమ్మ వరలక్ష్మి, మామ గోపాల్, పదవ తరగతి టీచర్ దుర్గా సార్ ప్రోత్సాహంతో అత్యుత్తమ మార్కులు సాధించాను. జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ మార్కులు సాధించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న తనకు తేజ విద్యా సంస్థల వారు ఉచిత జేఈఈ మెయిన్స్ లో శిక్షణ ఇస్తున్నారు.

### తేజ కళాశాలలో అత్యుత్తమ అధ్యాపక బృందం..
### – రమ్యశ్రీ, బైపీసీ టాపర్



పదవ తరగతిలో 557 మార్కులు సాధించడంతో తేజ కళాశాల వారు ఫ్రీ సీట్ కేటాయించారు. ఫ్రీ సీట్ విద్యార్థులమని ఎప్పుడు తమను నిర్లక్ష్యం చేయలేదు. తేజ కళాశాలలో అత్యుత్తమ బోధన సిబ్బంది ఉండడం.. స్టడీ అవర్స్ తోపాటు పక్క ప్రణాళికతో పరీక్షలకు సన్నద్ధం చేయడం ద్వారా ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించాను. మా అధ్యాపక బంధం, కళాశాల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, చైర్పర్సన్ ఉమాదేవి, ప్రిన్సిపల్ నేతవాణి, సాయి చైతన్య సహకారం మరువలేనిది. నీట్ లో అత్యధిక మార్కులు సాధించాలన్నది నా లక్ష్యం. తేజ విద్యాసంస్థలవారు తమకు ఉచితంగా నీట్ కోచింగ్ ఇస్తున్నారు. తనకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.

# గోరంట్ల పంచాయతీలో ఎలాంటి అక్రమాలు జరగలేదు

**-సర్పంచ్ భర్త నాగేనాయక్‌పై చేసిన ఆరోపణలు అవాస్తవం**
**-నన్ను రెచ్చగొట్టడం వల్లే ఆరోపణలు చేశా**
**-మంత్రి ఉషశ్రీ చరణ్ సమక్షంలో**
**ఉప సర్పంచ్ రాజారెడ్డి, సర్పంచ్ భర్త నాగేనాయక్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల గ్రామపంచాయతీలో రూ. 4 కోట్ల గోల్ మాల్ జరిగిందని, సర్పంచ్ సరోజా భర్త నాగే నాయక్ పై చేసిన ఆరోపణలు అవాస్తం అని ఉప సర్పంచ్ రాజారెడ్డి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మంత్రి ఉషశ్రీ సమక్షంలో రెండు రోజులుగా జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో ఆరా తీసి ఇరువురిని పార్టీ కోసం జగనన్న కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచనలు చేశారు. వర్గ విభేదాలకు తావు లేకుండా గోరంట్ల మండలంలో ప్రతి ఒక్కరు నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు కలసికట్టుగా ఉండాలని సూచనలు చేశారు, దీంతో రెండు రోజులుగా జరుగుతున్న ఉపసర్పంచ్ రాజారెడ్డి వీధిలైట్ వేయలేదని పంచాయతీ కార్మికుడిని దుర్భాషలాడారని ఆడియో గ్రూపులలో వైరల్ కావడంతో కొంత సమస్యగా మారి చివరకు దానికి మంత్రి చొరవతో సద్దుమణిగింది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రాజారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం మరియు ఇతర పార్టీ నాయకులు నన్ను రెచ్చగొట్టడం జరిగిందని నాగే నాయక్ ప్రోత్బలంతోనే వీడియో వైరల్ అయిందని, దీంతో తనకు బాధ కలిగి లేనిది ఉన్నట్లుగా నాలుగు కోట్ల అవినీతి జరిగిందని విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిన మాట వాస్తవమేనని అయితే గోరంట గ్రామపంచాయతీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని తెలిపారు. న్యాయబద్ధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కొంతమంది చెప్పడం వల్లనే కొంత ఆవేశంతో చెప్పడం జరిగిందని పంచాయతీలు అక్రమాలు జరిగిన మాట అవాస్తవమన్నారు. బోర్డు నిర్ణయంతోనే గోరంట్ల పంచాయతీలో శరవేగంగా అభివృద్ధి పనులు సర్పంచ్ సరోజ భర్త నాగే నాయక్ ఉప సర్పంచ్ రాజారెడ్డి గోరంట్ల గ్రామపంచాయతీలో అక్రమాలు జరిగాయని చేసినా ఆరోపణలకు తావు లేకుండా గోరంట్ల పంచాయతీలో అభివృద్ధి పనులు బోర్డు నిర్ణయంతోని శరవేగంగా జరుగుతున్నాయని ఎవరు ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని నాగే నాయక్ మంత్రి ఎదుట జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. పొరపాటున మాట్లాడడం జరిగిందని భవిష్యత్తులో కూడా జరిగిన అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో రికార్డులలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. అందరూ కలిసికట్టుగా పంచాయతీ అభివృద్ధికి పని చేస్తామని ఆయన తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలంలోని పెద్దిరెడ్డిపల్లి, బిందు నగర్, మారుతి నగర్, కోడిగనహళ్లి, గ్రామాలలో ఎన్నికల సమరంలో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు కలిసికట్టుగా పని చేస్తుండగా కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అవినీతి, అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలనే సంకల్పంతో జనసేన, టీడీపీ, బీజేపీ కార్యకర్తలు పని చేస్తున్నారు. సంపద ఎలా సృష్టించాలన్నది. చంద్రబాబుకు బాగా తెలుసు సంక్షేమం అన్న పదం పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుంచి అని, ఆ రోజు ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి చంద్రబాబు వరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని, వైసీపీ ప్రభుత్వం లాగా చెప్పింది ఒకటి, చేసేది ఇంకొకటి ఉండదన్నారు. వైసీపీ నాయకుల మోసపూరిత హామీలు నమ్మవద్దని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి ఇంటింటా ప్రచారం



**రొద్దం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి నాయకులు మాధవ నాయుడు, చిన్నప్పయ్య, నరసింహులు, నరహరి, సుబ్బరత్నమ్మ, చంద్రమౌళి, జివిపి నాయుడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం రొద్దం మండల పరిధిలోని నరనాగేపల్లి, రాచూరు, కనుమర, జక్కల చెరువు, నాగిరెడ్డిపల్లి, గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ అంశాలను తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపి, ఉమ్మడి అభ్యర్థులు హిందూపురం ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథిని, పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈసీ హరీష్, పుల్లప్ప చౌదరి, శ్రీనాథ్ చెన్నకేశవులు, మనోహర్, అస్వత్త నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పోలీస్ కవాతు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ డిఎస్పీ బాజీ జాన్ సైదా ఆద్వర్యములో గోరంట్ల పోలీసు స్టేషన్, ఇన్స్ స్పెక్టరు ఎం సుబ్బరాయుడు, వారి సిబ్బంది ఎఎస్సై మద్దిలేటి, హెచ్‌సిఎస్ వివి నాయక్, రమేష్ నాయక్, పిసిఎస్ రాము, కరుణాకర్ రెడ్డి, రమేష్, మరియు బిఎస్ఎఫ్ బెటాలియన్, ఇంచార్జీ ఆసిస్టంట్ కమండెంట్ అతు ఆధాని ఫియూజ్, బిఎస్ఎఫ్ ఎస్సై అజయ్ కుమార్ మరియు వారి సిబ్బందితో పాటు, జరగబోవు 2024 సార్వర్థిక ఎన్నికల దృష్ట్యా గోరంట్ల మండలంలో సమస్యతమక గ్రామాలు అయిన వానవోలు, ఎగువ గంగంపల్లి, దిగువ గంగంపల్లి గ్రామాలలో కవాతు నిర్వహించి, ప్రజలందరు తమ ఓటు హక్కుని స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు.

## బిజెపిలో పలువురు చేరిక



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు నాయకులు శుక్రవారం ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆధ్వ ర్యంలో ధర్మవరం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీ లో చేరారు. ధర్మవరం నియోజవర్గ సమగ్ర అభివృద్ధి, సంక్షేమం సత్య కుమార్ యాదవ్ తోనే సాధ్యమని, దేశ సమగ్రత రాష్ట్ర అభి వృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని మనస్ఫూర్తిగా నమ్మి స్థానిక నాయకుల కుట్ర రాజకీయాలకు విషగి వైకాపాన వీడి బిజెపి లో చేరడం జరిగిందని ఆదినారాయణ యాద వ్ తెలిపారు. తనతో పాటు తన అభిమా నులు నాయకులు బిజెపి పార్టీలో చేరి పార్టీ పటిష్టత అభి వృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. భవిష్యత్తు లో పెద్ద ఎత్తున చేరిక లు ఉంటాయని పేర్కొ న్నారు. ప్రభాకర్ రెడ్డి చంద్రశేఖర్ చంద్ర మోహన్, తిరుపాల్ తదితరులు ఆదినా రాయణ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ సభ్యత్వం స్వీక రించారు. వీరికి సత్య కుమార్ యాదవ్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు.

### ఇంటర్మీడియట్ ఫలితాల్లో మెరిసిన
## రామగిరి మోడల్ స్కూల్ విద్యార్థులు..




**రామగిరి మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరం ఫలితాలు వెలువడిన సందర్భంలో రామగిరి మండలంలోని రామగిరి ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు అని ప్రిన్సిపాల్ సర్వేశ్వరీ తెలిపారు. రెండవ సంవత్సరంలో మొత్తం 85% , మొదటి సంవత్సరంలో 89% ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు అలాగే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో అత్యధిక మార్కులు సీఈసీ గ్రూపుకు చెందిన టి అంజలి 861/1000 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపుకు చెందిన జగదీశ్వరి , ఆర్ కల్పన 380/470 మార్కులతో మొదటి స్థానంలో నిలిచినట్లు ఆమె తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సర్వేశ్వరి అభినందించారు.

## టోఫెల్ ఎగ్జామ్ నిర్వహణను పరిశీలించిన ఎంఈఓ



**రామగిరి మేజర్ న్యూస్ :** విద్యార్థులలో చదవడంలోనూ వినడంలోనూ నైపుణ్యతను సాధించడానికి నిర్వహిస్తున్న టోఫెల్ పరీక్షను శుక్రవారం రామగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మండలంలోని నసనకోట గురుకుల పాఠశాలలో పర్యవేక్షించారు. ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ టోటల పరీక్ష లో పాటించవలసిన నియమాలను గూర్చి విద్యార్థులకు తగు సూచనలను తెలియజేశారు. అలాగే పాఠశాలలోని సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నసనకోట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అమీనా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ చాటిన కత్తుల జస్వంత్



**ధర్మవరం మేజర్ న్యూస్..** ధర్మవరం పట్టణం సంజయ్ నగర్ కు చెందిన కత్తుల బాబ్జి సునీత దంపతుల కుమారుడు కత్తుల జస్వంత్ ఇంటర్ మొదటి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను చాటాడు.కత్తుల జస్వంత్ 10వతరగతి లో కూడా అత్యధిక మార్కులు సాధించగా ఇంటర్ విజయవాడ చైతన్య కాలేజ్ చదివాడు. అక్కడ మొదటి సంవత్సరం పరీక్షల్లో కూడా మంచి మార్కులు సాధించాడు. 470 మార్కులకు 427 మార్కులు సాధించి కాలేజ్ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారు. తల్లిదండ్రులు బాబ్జి, సునీతలు స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. జస్వంతుని బంధు మిత్రులు అభినందించారు.

## ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలి

**- డాక్టర్ దిలీప్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు గ్రామ ప్రజలు తప్పక పాటించాలని డాక్టర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దర్శనమల పీహెచ్సీ రావులచెరువు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్ చెకప్ లు, గర్భవతులు బాలింతర్లకు నెలవారి చెకప్ లు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. మంచానికి పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. అంగన్వాడి 4డి స్క్రీనింగ్, సాధారణ జబ్బులకు చూసే వారికి కూడా ఉచిత మందులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బ్రహ్మానందరెడ్డి, ఏఎన్ఎం రేణుక, ఎమ్మెల్ హెచ్ పి. పరిమళ, ఆశా కార్యకర్తలు సావిత్రమ్మ, సరస్వతీ, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

## వైభవంగా జ్యోతుల మహోత్సవం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సోమందేపల్లిలోని చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు డీ.సీ ఈశ్వరయ్య ఆధ్వర్య ంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. మంత్రి ఉషా శ్రీ చరణ్, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత కూడా పూజల్లో పాల్గొన్నారు. చేనేత విభాగం నాయకులు సి.సి హరి, అశోక్, మంజు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిని వీడి వైఎస్ఆర్సిపిలో చేరిక

**– ఆహ్వానించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్**



తలుపుల, మేజర్ న్యూస్ : కదిరి నియోజ కవర్గంలో టిడిపిని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతోంది. కదిరి వైసీపీ ఎమ్మెల్యే పార్టీ బిఎస్ మక్బుల్ అహ్మద్ సమక్షంలో తలుపుల మేజర్ పంచాయతీకి చెందిన షేక్షావలీ, మైనుద్దీన్, మాలిక్ భాష, మహబూబ్ భాష, సైఫుద్దీన్, ఖలీల్ భాష, బాబా ఫకృద్దీన్, షార్ఫుద్దీన్ తదితరులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్, కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డిలు కండువా వేసి పార్టీలకు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాయమాటలు చెబుతూ మరోసారి రాష్ట్ర ప్రజలని మోసం చేయాలని చూస్తున్న టిడిపి కూటమిని నమ్మి మోసపోవద్దని వారికి సూచించారు. అదేవి ధంగా నిరంతరం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రెండ వసారి ఆశీర్వదించడానికి ఫ్యాను గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌పై చర్యలు చేపట్టాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : గోరంట్లలో పనిచే యు చున్న ఎస్సీ స్కావెం జర్ ను ఉప సర్పంచ్ రాజారెడ్డి చెప్పలేని భాషలో బూతులు తిట్టడం జరిగిందని ఆయనపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరుతున్నట్లు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. వెంటనే రాజారెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థిని నిఖితబాయి అద్భుత ప్రతిభ



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఇంటర్మీడియట్ ఫలితాలను ప్రకటించింది. పట్టణ సమీపంలోని బ్లూమూన్ కళాశాలలో మొదటి సంవత్సరం సిఇసి గ్రూప్ చదువుతున్న విద్యార్థినినికి తాబాయి 475/500 మార్కులు సాధించారు. దీంతో విద్యార్థిని కళాశాల చైర్మన్ శివశంకర్ తో పాటు, ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

## కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటకు సన్మానం..



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర నాయి బ్రాహ్మణ బిసి సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతా రామ్ లు కదిరి నియోజకవర్గం సాధికార సమితి ప్రెసి డెంట్ గా ఇల్లూరు కృష్ణ , ప్రధాన కార్యదర్శిగా కరమల ముని కుమార్లను నియమిం చారు. ఈ నియామ కానికి సహకరించిన ఎన్డీఏ కూటమి కందికుంట వెంకటప్ర సాద్ ను శుక్రవారం కదిరి పట్టణంలోని వారి స్వగృహంలో శాలువాతో సన్మానం చేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు సోంపాలెం నాగభూషణం ,కదిరి టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు కేబి నాగప్ప, కదిరి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు టి రమణ , సాధికార సమితి పార్లమెంటు సభ్యులు బాపనపల్లి శ్రీరాములు, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌లో కేజిబివి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో చదువు తున్న విద్యార్థినిలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. 11 మంది పరీక్షలు రాయగా 11 మంది ఉత్తీర్ణత సాధించారని, రాచినే పల్లికి చెందిన పి. శశికళ 774 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఉపా ధ్యాయులు, ప్రిన్సిపల్ శిరీష సహకారంతో విజయం సాధించా మని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.

## గుండెపోటుతో వాచ్‌మెన్ మృతి..



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎపి మోడల్ స్కూల్ యందు డే వాచ్ మెన్ గా విధులు నిర్వహి స్తున్న రామక్రిష్ణ శుక్ర వారం తన నివాసంలో గుండె పోటుతో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల పాఠశాల సిబ్బంది మౌనం పాటించి, నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన స్పేస్ విద్యార్థులు

కదిరి, మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో కదిరి రూరల్ పరిధి లోని కుమ్మరవాం డ్ల పల్లిలో ఉన్న స్పేస్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు హరీష్ స్కూల్స్ విద్యాసంస్థల అడ్వైజర్ యం.యస్. ప్రశాంత్, కరస్పాం డెంట్ యం.యస్. కిరణ్ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో సి.సంతోష్ కుమార్ 470 మార్కులకు గాను 465 మార్కులతో రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్ సాధించారు. పి. గణేష్ హెచ్.యస్, రాఫియా ఫిర్దోస్ లు 461 మార్కులు, యం.యస్. సానియా 459, వేదాంత్ 459 మార్కులు, యం. యస్. ఫిర్దోస్ 450 మార్కులు సాధిం చారు. బైపిసి విభా గంలో యం. దినేష్ 440 మార్కులకు గాను 431 మార్కులు సాధించి టౌన్ టాపర్ గా నిలిచారు. కౌసర్ 421, ఆలీషా 414, ఆసిఫాలకు 410 మార్కులు వచ్చాయి. సిఈసి విభాగంలో బల్కీష్, అభిషేక్ రావు 419 మార్కులు తెచ్చుకొని టౌన్ టాపర్ గా నిలిచారు. అదేవిధంగా ద్వితీయ సంవ త్సరం ఎంపిసి విభా గంలో నాఫియా 978 మార్కులు సాధించి టౌన్ టాపర్ గా నిలి చింది. కీర్తన 926, అఫ్రా 925, గాయ త్రిలకు 923 మార్కు లు వచ్చాయి. బైపిసి విభాగంలో పి. యశ్వంత్ కుమార్ 948, రూఖియా అంజూ మ్ 925 మార్కులు



సాధించి టౌన్ టాపర్ గా నిలి చారు. సిఈసి విభాగం లో కిరణ్ కుమార్ 950 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచినట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా యం. యస్. ప్రశాంత్, యం. యస్. కిరణ్ లు మాట్లాడుతూ.. కార్పొరేట్ కళాశాల లకు ధీటుగా తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంక్ లు సాధించడం సంతోష దాయకమన్నారు. కార్పొరేట్ కళాశా లలకు మించి స్పేస్ కళాశాలలో నాణ్య మైన విద్యను అందిస్తున్నామని, ఇందుకు నిదర్శనం నేడు వెలు వడిన ఫలితాలే అన్నారు. విద్యార్థులు పై చదువుల్లో ఇంకా మంచి ర్యాంక్ లు సాధించి, చరిత్ర సృష్టిం చాలని ఆకాంక్షించారు. మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి వారు ధన్యవాదాలు తెలియజే శారు.

## ఇంటర్ ఫలితాలలో బ్లూమూన్ విద్యార్థుల ప్రభంజనం

**– విద్యార్థులకు అభినందనలు తెలిపిన చైర్మన్ శివశంకర్**



కదిరి, మేజర్ న్యూస్ : ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో పట్టణ సమీపంలోని గంగమ్మ మరి వద్దనున్న బ్లూ మూన్ ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు ఫలితాలలో ప్రభంజ నాన్ని సూచించారు. ఇంటర్ మొదటి సంవ త్సరం సిఇసి విద్యార్థు లు విజయ దుందుభి మోగించారు. ఎం నిఖి తా భాయ్ 475/500 మార్కులు సాధించడం జరిగింది. పిఎస్ నాజి యా 463/500, ఎస్ ఎం యజ్ఞాని 460/ 500, ఎస్.శ్రీలత 475/500, మందాకిని 444/500, రెడ్డి రాజు ల భరణి 481/500, ద్వితీయ సంవత్సర సీఈ సి లో షిమాపిర్దన్ 914/1000 సాధిం చారు. అలాగే మొదటి సంవత్సరం బైపిసి నందు పి.సభా హత్ 425/440, ఫిర్దన్ 401/440, ఎస్.కె అఫ్రా 398/440, మొదటి సంవత్సర ఎంపీసీలో మైథిలి 440/470, తేజస్విని 434/470, సారియా సాదిక్ 431/470, మేఘన 427/470, సానియా 417/470, సెకండ్ ఎంపీసీలో షీమా 946/1000, సాయి 907/1000 మార్కులతో ప్రభం జనం సృష్టించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ మంచు శివశంకర్ అభినందనలు తెలియజేశారు. ఉత్త మ బోధనకు కృషిచేసిన అధ్యాప కులను సైతం చైర్మన్ అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి కావాలంటే టిడిపి రావాలి



అగళి మేజర్ న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సుమారు 5000 మంది కార్యకర్తలు అభిమానులు నాయకులతో మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా రొళ్ళ, ఆగళి, గుడిబండ, అమరాపురం, మడకశిర మండల కేంద్రాలలో భారీ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ మడకశిర అభివృ ద్ధి కావాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కుమారస్వామి, బొమ్మరసనపల్లి మంజునాథ్, మాజీ జెడ్పిటిసి రామకృష్ణ యాదవ్,మాజీ సర్పంచ్ శివలింగప్ప, శివానంద, ఎంపీటీసీ నాగోజి,వార్డ్ మెంబర్ ఉమేష్ పాల్గొన్నారు.

## పోలీసుల కవాతు

అమడగూరు, మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు నల్ల మాడ సిఐ రాజేం ద్రనాథ్ యాదవ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని పురు వీధుల గుండా పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ సార్వ త్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమం లో ఎస్సై మక్బూల్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి సాధకుడు.. దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**– దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి – దుద్దుకుంట కిషన్ రెడ్డి**

అమడగూరు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి అభివృద్ధి సాధకుడు, నిరంతర శ్రామికుడు ఎంఎల్ఏ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట తనయుడు దుద్దు కుంట కిషన్ రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం మండల పరిధిలోని చీకిరేవులపల్లి పం చాయతీ పరిధిలోని రెడ్డివారి పల్లి, సీతి రెడ్డిపల్లి,చీకిరేవులపల్లి, గంగిరెడ్డిపల్లి, నల్లగు ట్లపల్లి గ్రామాలలో దుద్దుకుంట కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. తొలత కిషన్ రెడ్డి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన నవర త్నాలు, సంక్షేమ పథ కాలపై ఆయా గ్రామా ల్లో ఇంటింటికి వెళ్లి పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దుద్దు కుంట కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పుట్టపర్తి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే మరోసారి దుద్దు కుంట శ్రీధర్ రెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. అనం తరం ఇంటింటికి తిరిగి ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ సూర్య నారాయణ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ జయప్ప, , మండల బూత్ కమిటీ కన్వీనర్ రంగారెడ్డి, బూత్



కమిటీ కో కన్వీ నర్ లచ్చి, రాష్ట్ర బట్రా జుల సంఘం డైరెక్టర్ మధుసూదన్ రాజు, సర్పంచులు సురేందర్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, ఆదినారాయణ, ఎంపీటీసీలు సురేందర్ రెడ్డి, నాగరాజు, శ్రీరాములు,పెద్దపయ్య, సింగల్ విండో అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులుఉత్తమ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, రామి రెడ్డి, భయ్యా రెడ్డి, సురేష్, లక్ష్మారెడ్డి మురళీమోహన్, వెంకట్ రెడ్డి, ఆదినారాయణ, శంకర,తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఈవీఎంలు, వివిప్యాట్‌ల మొదటి ర్యాండమైజేషన్..

## – జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సాధారణ ఎన్నికలు – 2024లో భాగంగా ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) చేపట్ట డం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ జి.రామ కృష్ణారెడ్డి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) మాట్లాడుతూ పకడ్బందీగా ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా వారు ఏప్రిల్ 12వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఈవీఎంలు, వివిప్యాట్స్ ల ర్యాండమైజేషన్ కోసం సాఫ్ట్ వేర్ ను అభివృద్ధి చేయడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఈఓ లాగిన్ నుంచి ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ను చేపట్టామన్నారు. ముందుగా అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టామని, అనంతరం జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టి పూర్తి చేశామన్నారు. ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలను పంపిస్తామన్నారు. ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీ విజయ్ భాస్కర్ రెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఉమాపతి, టిడిపి ప్రతినిధి చెరుకుతోట పవన్ కుమార్, బీఎస్పీ ప్రతినిధి అంజయ్య, కాంగ్రెస్ ప్రతినిధి షేక్ ఇమామ్ వలి, బిజెపి ప్రతినిధి ఈశ్వర ప్రసాద్, సిపిఐఎం ప్రతినిధి బాల రంగయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి షేక్ మసుద్ వలి, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# సమిష్టిగా కృషి చేద్దాం.. విజయం సాధిద్దాం : గుమ్మనూరు ఈశ్వర్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడేందుకు టీడీపీతో పాటు జనసేన, బీజేపీలతో కలిసి సమిష్టిగా కృషి చేసి విజయం సాధిద్దామని మాజీమంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొ న్నారు. మండలంలోని దేవరపల్లి, కాళాపురం గ్రామాల్లో శుక్రవారం ఆయన సూపర్ సిక్స్ పథకాలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గెలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంద న్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయా రన్నారు. ప్రతి కుటుంబంపై ఆర్థికభారం మోపారన్నారు. నిత్యవసర సరుకులు, పెట్రోలు, డీజిల్, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు ఇలా ఎడాపెడా పెంచేసి బాదారన్నారు. దీంతో నిరుపేద కటుంబాల జీవనం కడుభారంగా మారిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. నిరుపేద కుటుంబాల జీవనానికి ఎలాంటి డోకా ఉండదన్నారు. ఆయా కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ఎంతో తోడ్పాటు గా ఉంటాయన్నారు. అలాగే సీనియర్ నాయకుల ఇళ్లను సందర్శించి వారితో చర్చిం చారు. సమిష్టిగా కృషి చేసి టీడీపీ జెండాను ఎగురవేద్దామని కోరారు. ఈ కార్యక్ర మంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, టీడీపీ ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మాలిక్ బాషా, మాజీ కౌన్సిలర్లు టీటీ రమణారావు, మారుతి, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, సీనియర్ నాయకులు నారాయణస్వామి, ఆర్ఆర్ రమేష్, బాలరాజు, ఓబులేసు, హమాలీ గోపాల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలు విడుదల..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. మొదటి సంవత్సరం ఇంటర్ జనరల్ మొత్తం 21,826 పరీక్షలు రాయగా 13115 మంది విద్యార్థులు పాస్ కాగా 60 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం 15,653 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 12,210 మంది ఉత్తీర్ణత సాధించడంతో 78 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఒకేషనల్ ఇంటర్ ఫస్టియర్ 1861 మంది పరీక్షలు రాయగా 1090 మంది పాస్ కావడంతో 58.571 శాతం ఉత్తీర్ణత నమోదయింది. రెండవ సంవత్సరం ఒకేషనల్ 1072 మంది పరీక్షలు రాయగా 807 మంది పాస్ కావడంతో 75 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఇంచార్జ్ ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్ తెలిపారు.




# మొదటి విడత ఈవిఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## – జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో మొదటి విడత ఇవిఎం రెండమనైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్ సైట్ లో పూర్తి అయిందని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఈ.యమ్.ఎస్ 2.ఓ నిర్దేశిత వెబ్ సైట్ లోమొదటి విడత ఇవిఎం రెండమనైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. రాండ్మైజేషన్ వలన ఆరు నియోజకవర్గాలకు, పార్లమెంటుకు సంబంధించిన సెంట్రల్ యూనిట్స్, బ్యాలెట్ యూనిట్స్, వివి పాట్ ఎన్ఐసి ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో వెంకట శివ సాయి రామిరెడ్డి, కలెక్టర్ ఎన్నికలు విభాగం అధికారి మైనుద్దీన్, సిపిఎం జనరల్ సెక్రెటరీ ఇంతియాజ్, బిజెపి ప్రతినిధి అమర దేవేంద్ర, బీఎస్పీ ప్రెసిడెంట్ సుబ్బరాయుడు, దండు నాగరాజు, వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రెటరీ బిఆర్ వేణుగోపాల్ రెడ్డి, పెద్దన్న, రామకృష్ణ లు పాల్గొన్నారు.

# మీసం మెలేసిన పెద్దాయన.. స్టెప్పులేసిన మహిళలు..

## – తపోవనంలో 'ఇంటింటికీ వైసీపీ

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**
అనంతపురం అర్బన్ పరిధిలోని ఏ నారాయణపురం పంచాయితీ పరిధిలోని తపోవనం లో శుక్రవారం కొనసాగిన 'ఇంటింటికీ వైసీపీ'... నాలుగున్నరేళ్లుగా అనంతపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులు ఓ పెద్దాయన్ను ఓటు అభ్యర్థించగా గతంలో జన్మభూమి కమిటీ సభ్యుల కాళ్ళు పట్టుకున్నా పింఛన్ రాలేదని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా వచ్చిన తర్వాత వాలంటీర్ ద్వారా కొత్త పింఛన్ రావడమే కాకుండా ఉదయాన్నే తలుపుకొట్టి మరీ పింఛన్ ఇస్తున్నారని.. మా ఊపిరి ఉన్నంతవరకు జగన్మోహన్ రెడ్డి కు రుణపడి ఉంటామని భావోద్వేగంతో జెండా చేత పట్టి జై జగన్, జై అనంత అంటూ మీసం మెలేసాడు.మహిళలు సంతోషంతో స్టెప్పులు వేస్తూ..మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని.. వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు.



# జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన ఎస్పీ..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాత ఆర్డీఓ ఆఫీస్ లో ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగు రూంలను పరిశీలించారు. అదేవిధంగా శింగనమల, అనంతపురం అర్బన్, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎంలు భద్రపరచనున్న స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, జూనియర్ కళాశాల మరియు ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలను విజిట్ చేశారు. మెయిన్ స్ట్రాంగు రూం నుండీ ఈవిఎంలను తరలించాక ఎలాంటి భద్రత కల్పించాలి, సదరు స్ట్రాంగు రూంలకు ఎగ్జిట్ ఎంట్రెన్స్ పాయింట్లు ఎక్కడ పెడితే బాగుంటుంది, నిరంతరం బందోబస్తు చేపట్టే గార్డు పాయింట్ , సిసి కెమేరాలు, తదితర విషయాలపై సమీక్షించారు. జిల్లా ఎస్పీ తో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్ లక్ష్మినారాయణరెడ్డి, అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవ రెడ్డి, త్రీటౌన్ ఎస్సై గోపాలుడు వెళ్లారు.



# భద్రాచల సీతమ్మ వారికి సారె సమర్పణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సీతమ్మ వారి జన్మ సంవత్సరం పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తారీఖున సీతమ్మవాకి సారే సమర్పణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన విషయం విదితమే. అందులోనే ప్రధాన సారేలను లిభద్రాచలంలోని సీతమ్మవారికి ఈ దినం అధ్యక్షుడు విజయ సాయికుమార్ భద్రాచలం నరసింహ సేవా వాహిని వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామీజీ ఈసారెను బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజు ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అమ్మవారికి సారే సమర్పించారులి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లోని లికడప జిల్లాలోని ఒంటిమిట్టలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో ఉన్న తిరుపతి శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలోను సారే సమర్పణ కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలను నిర్వహిస్తామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ తెలిపారు.

# ఎన్నికల ప్రచారంలో మెట్టు విశ్వనాథ్ రెడ్డి



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం రంగ చేడు గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు కలిసి ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయదుర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు విశ్వనాథ్ రెడ్డి మరియు, మండల కన్వీనర్ లక్ష్మీకాంత్ రెడ్డి ఇంటింటికి కార్యక్రమంను నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు విశ్వనాథ్ రెడ్డిని నీరాజనం పట్టారు. స్థానిక నాయకులు బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే నాయకుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలబడిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రినీ చేసుకునే ఆపశ్యకత ప్రజలందరి పైన ఉందన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం ఇలాగే కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకే ఓటేసి మరోసారి అధికారంలోకి రావాలన్నారు ప్రజా రంజిక పథకాలను ప్రవేశపెట్టి ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ అయితే నేమి జలయజ్ఞం అయితే నేమి ఫీజు రియంబన్ పథకాల ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడ్డారు అన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా జగన్మోహన్ రెడ్డి కూడా 3వేలు రూపాయలు పెన్షన్ అమ్మ ఒడి విద్యా దీవన వసతి దీవెన నాడు నేడు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి స్థిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు అన్నారు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో చెప్పుకోవడానికి ఒక ప్రచారంజిక పథకం కూడా లేదన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ బూటకమే తప్ప మరొకటి లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చాడంటే కచ్చితంగా నూటికి నూరు శాతం హామీలు నెరవేరుస్తారు అన్నారు గ్రామం పురవీధుల గుండా రోడ్ షో నిర్వహించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నేత్ర పల్లి కాంట్రాక్టర్స్ క్లాస్ వన్ కాంత రెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి, తాళ్లకేర వీరభద్ర రెడ్డి, గోనబావి ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ భవాని, బేలో సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, కోనాపూర్ ఈశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వన్నప్ప, బేలోడు రామాంజనేయులు, ఎస్ ఎస్ ఎల్ రాష్ట్ర కార్యదర్శి బి టి పి గోవిందు రాజు, మండల ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు అభిమానులు వైయస్సార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల ఎన్నికల్లో పోటీ చేయాలి

**-అభిమానులు ఏకగ్రీవ తీర్మానం**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట సూర్యనారాయణ అసెంబ్లీ బరిలో నిలవాలని అందుకు తామందరము గెలిపించడానికి సిద్ధంగా ఉన్నామంటూ అభిమానులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 11.00గంటలకు ధర్మవరం పట్టణంలోని మాజీ శాసనసభ్యులు శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ అన్న ఆఫీసు నందు జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంనకు ధర్మవరం పట్టణంలోని 40వార్డులో వున్న నాయకులు, కార్యకర్తలు, అన్న అభిమానులు, తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గోనుగుంట తప్పకుండా పోటీచేయాలని అందరూ ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రతి వార్డులోని నాయకులు ప్రజలందరి అభిప్రాయం సేకరించగా అందరూ సూరి పోటీ చేయాలని, మేము అందరూ అన్ని వార్డుల లోను తిరిగి ఆయన విజయానికి కష్టపడి అత్యంత మెజారిటీతో గెలిపించు కొంటామని పేర్కొన్నారు. పట్టణంలోని నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వీరందరి అభిప్రాయం లను గోనుగుంట సూరి అన్న దృష్టికి తీసుకొని వెళుతామని పెద్దలు, టౌన్ అధ్యక్షులు పేర్కొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు



**పరిగి, మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ ఫలితాలు శుక్రవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా విడుదల అయ్యాయి. అందులో భాగంగా పరిగి మండలం కాలుపల్లి సమీపంలో ఉన్న విద్యా నిధి కళాశాల విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మార్కులు సాధించిన విద్యార్థుల ఇలా ఉన్నాయి ఎంపిసిలో పూర్ణిమ 988/1000 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ వచ్చింది. భారతి 461/470, తేజస్విని 428/ 440 అత్యధిక మార్కుల సాధించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యానిధి కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రైతుల మోటార్లకు మీటర్లు బిగించమని ప్రధాన రాజకీయ పక్షాలు ప్రకటన చేయాలి

**-ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం మధుసూదన్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతుల మోటార్లకు మీటర్లు బిగించమని ప్రధాన రాజకీయ పక్షాలు తమ మేనిఫెస్టోలో ప్రకటన చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం. మధుసూదన్ డిమాండ్ చేశారు. వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో శుక్రవారం రైతుల మోటార్లకు మీటర్లు బిగించడానికి ఏపీ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే రైతుల మోటార్లకు మీటర్లను బిగించే విధానాన్ని విరమించుకోవాలని ఆయన హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భాజాపాతో కలిసి వచ్చే పార్టీలను, రాష్ట్రంలో అధికారం లో ఉన్న వైకాపా ప్రభుత్వానికి ఏపీ రైతు సంఘం తరపున సూచన చేస్తున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలు తమ మేనిఫెస్టోలో రైతుల మోటార్లకు మీటర్లు పెట్టమని ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా భవిష్యత్తులో అధికారాన్ని చేపట్టే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పాలిట నష్టాన్ని కలిగించే నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పారు.లేదంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి ప్రత్యక్ష పోరాటాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, జ్ఞానమూర్తి, మురళి, వీరాంజనేయులు, రవికుమార్, సీనప్ప, కుమ్మరి వెంకటేశులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రజాదరణ చూసి టిడిపికి ఓటమి భయం పట్టుకుంది

**-విజయ సంకల్ప యాత్రలో వైయస్ఆర్సీపీ జోనల్ ఇన్చార్జ్ ప్రణయ రెడ్డి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర లో వస్తున్న ప్రజాదరణ చూసి టిడిపి వారికి ఓటమి భయము పట్టుకొందని వైఎస్సార్సీపీ జోనల్ ఇన్చార్జ్ ప్రణయ్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో శుక్రవారంచేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా బెలుగుప్ప ఎర్రతాత దేవాలయం నుంచి బైకులలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీగా ఎర్రగుడి గ్రామంకు తరలి వెళ్లారు. ముందుగా గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున ప్రణయ్ రెడ్డికి పూలమాలవేసి హారతిపట్టి పూలు చెల్లుతు స్వాగతం పలికారు అనంతరం గ్రామ వీధుల గుండా చైతన్య రథంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరము పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి పేద ప్రజల మనసులో చిరు స్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఒక్కడే అని గుర్తు చేశారు ఎర్రగుడి గ్రామానికి ఎన్నికల ముందు ఇచ్చిన మాట కోసం ఊరికి తారు రోడ్డు వేయించి గ్రామంలోకి అడుగుపెట్టానని సభ ముఖంగా తెలియజేశారు. టిడిపి ఎమ్మెల్యే కేశవ్ నాలుగున్నర సంవత్సరాలు నియోజకవర్గంలో రాకుండా, ప్రజల సమస్యలు తెలుసుకోకుండా ఇప్పుడు ఎన్నికల సమయంలో ప్రజలు గుర్తుకొచ్చారా అని విమర్శించారు. అంతేకాకుండా పయ్యావుల కేశవ్ ఉరవకొండ పట్టణంలో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం లో నియోజవర్గానికిఏం అభివృద్ధి జరిగిందో చెప్పు విశ్వేశ్వర రెడ్డి అని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక్క బెలుగుప్ప మండలంలోనే తొమ్మిది గ్రామాలకు తారు రోడ్లు వేయించడం అభివృద్ధి కాదా అది నీకు కనిపించలేదా అంతేగాక బెలుగుప్ప గ్రామంలో పశువైద్యశాల, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కోట్లు వెచ్చించి నిర్మించింది ఈ ప్రభుత్వంలో కాదా అని ప్రశ్నించారు, అంతేగాక ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలు, ఆర్ బి కే లు, వెల్నెస్ సెంటర్లు, నాడు నేడు కింద పాఠశాలలో అభివృద్ధి చేసినవి అవి నీకు కనిపించవా అని పయ్యావుల కేశవ్ పై తీవ్రంగామండిపడ్డాడు, పింఛన్ల ను వాలంటరీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయకుండా అడ్డుకున్నది టిడిపి వారు కాదా అని ప్రశ్నించారు వచ్చే ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను చూసి జగన్మోహన్ రెడ్డిని సీఎంగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే ఎంపీగా శంకర్ నారాయణను ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరెడ్డిని గెలిపించుకుంటే మన ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, కన్వీనర్ మచ్చన్న, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ పుష్పావతి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ రామాంజనేయులు, సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, శివారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వైఎస్ సర్పంచ్ వన్నూరు సాబ్, సచివాలయం కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు నరగన్న, అంగడి ఎర్రి స్వామి, చంద్రశేఖర్, ప్రకాష్, రామాంజనేయులు, రుద్రన్న, సీనప్ప, వన్నూరు స్వామి, సర్పంచులు ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10 వైసీపీకుటుంబాలు టీడీపిలోకి చేరిక



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్** బుక్కపట్నం మండలం గసిక వారిపల్లికి చెందిన 10 వైసీపీ కుటుంబాలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో పార్టీలోకి చేరిన వారికి టిడిపి కండువా వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. టీడీపీతో న్యాయం జరుగుతుందని భావించి టీడీపీలోకి చేరినట్లు గసిక వారి పల్లి చెందిన వాలంటీ రవి రమణ లక్ష్మీపతి ఓబుల పతి రామచంద్ర వాలంటీర్ సూరి అంకప్ప విశ్వనాథ్, శ్రీనివాస్ రెడ్డి పలువురు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఎటూరి శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, యదాలంకపల్లి హరి, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి

**-ఎన్నికల ప్రచారంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి**

ఓబులదేవరచెరువు: మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి సంక్షేమ సాధ్యమని,త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశానికి పట్టం కట్టాలని, పుట్టపర్తి నియోజకవర్గ కూటమి అభ్యర్థిని పల్లె సింధూ ర రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డి శుక్రవారం జంబుల వాండ్లపల్లి, డబ్బురు వారి పల్లి, మరికొన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. వారికి నాయ కులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకా లను వివరిస్తూ, సైకిల్ కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాల ని కోరారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబా బుతోనే సాధ్యమని పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, కన్వీనర్, జనసేన నాయకులు పత్తి



చంద్రశేఖర్, జయ చంద్ర, ఆనంద్ రెడ్డి, అందినప్ప, కరుణాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, రామానాయుడు సర్పంచ్ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, అబ్బులు, చంద్ర, తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## మారణాయుధాలతో దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

**– అడిషనల్ ఎస్పీకి విన్నవించిన ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈ నెల 6న అనంతపురం జిల్లా రాప్తాడు మండలం కళాకారుల కాలనీలో నివాసముంటున్న గిరిజన దంపతులైన సాకే బాదుల్లా, అతని భార్య తులసిల పై అగ్రవర్ణ కులానికి చెందిన వ్యక్తులు అత్యంత దారుణంగా వేట కొడవలి, రోకలి బండల తో దాడి చేసి, తలను పగల గొట్టిన సంఘటనపై రాప్తాడు పోలీసులు కేవలం నిందితులకు అనుకూలమైన సెక్షన్లు నమోదు చేసి, గిరిజన కుటుంబానికి తీవ్ర అన్యాయం చేసిన తీరుపై జిల్లా ఎస్సీ ,ఎస్టీ సంఘాల నాయకులు శుక్రవారం అనంతపురం జిల్లా అడిషనల్ ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు జిల్లా ఎస్పీకి గిరిజన దంపతులకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. దాడి చేసిన అగ్ర కులాళ్లకు చెందిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చెయ్యాలని ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అడిషనల్ ఎస్పీ స్పందిస్తూ మెడికల్ రిపోర్ట్స్ ను పరిశీలించి వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న, సాకే చిరంజీవి, సబ్ డివిజనల్ కమిటీ సభ్యులు పోలా వీరాంజనేయులు, ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగ రామాంజనేయులు, ఎరుకల ప్రజా పోరాట సమితి అధ్యక్షురాలు సాకే ముత్యాలమ్మ , నల్ల బోతుల లక్ష్మి,సాకే అంజలి, దళిత గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తాచాటిన అంబేద్కర్ గురుకులాల విద్యార్థులు

**– విద్యార్థులను అభినందించిన ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ మురళీకృష్ణ**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ (2023బి24) ఫలితాలలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యార్థులు అద్భుత పలితాలు సాధించారని ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ. మురళీకృష్ణ తెలియజేశారు.ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను రెండు జిల్లాల్లో కలిపి 767 మంది పరీక్ష రాయగా 666 మంది (86 % ) మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో 820 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 748 మంది (91% ) ఉత్తీర్ణులైనట్లు ఆయన తెలిపారు . ఉమ్మడి జిల్లాలలో మొత్తం 13 కళాశాలలు వుండగా వాటిలో మూడు కళాశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి అని మరియు నాలుగు కళాశాలలు 90% నుండి 98% సాధించాయి అని తెలియచేయుటకు గర్విస్తున్నామని తెలిపారు. ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ లో గరిష్టంగా 975, బైపిసి లో గరిష్టంగా 966 మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం లో ఎంపీసీ లో 470 కి గాను 462 , బిపిసి లో 440 కి గాను 434 మార్కులు సాధించారని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో వుమ్మడి జిల్లాల గురుకులాలు 2 ,3 స్థానం.లో నిలిచాయని తెలిపారు. ఇందుకు కృషి చేసిన గురుకులాల ప్రిన్సిపాల్ లకు, భోధనా సిబ్బందిని ఆయన అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బిందు ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం.




హిందూపురం మేజర్ న్యూస్:-స్థానిక పట్టణంలో బైపాస్ రోడ్డులో పట్టుగూళ్ల మార్కెట్ ఎదురుగా శుక్రవారం బిందు ఫెయిర్ ఎగ్జిబిషన్ గొప్ప ప్రారంభం జరిగింది.ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ యజమాని నగేష్ మాట్లాడుతూ చిన్నారులకు, తల్లిదండ్రులకు ఒక నూతన వినోదాన్ని అందించాలని సదుద్దేశంతో అధికారుల సహకారంతో బిందు ఎగ్జిబిషన్ ను ప్రారంభోత్సవం చేసామని తెలిపారు. అన్ని రకాల అండర్ వాటర్ టన్నెల్ , ఫిష్ ఆక్వేరియం ఎక్సో తది తర ఎంటైర్ మెంట్స్ అందుబాటులో ఉంచినట్లు నగేష్ తెలిపారు.

## వాల్మీకి ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం..

**– వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం..**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రతిభ పురస్కారాలు అందజేయునున్నట్లు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆర్సి అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి చైతన్యకుమార్, కోశాధికారి పవన్ కుమార్ లు శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు 400 మార్కులకు పైబడి, ప్రైవేట్ కళాశాలలో చదివిన విద్యార్థులు 420 మార్కులకు పైబడి, రెండవ సంవత్సరంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 850, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు 900 మార్కులకు పైబడి సాధించిన వారు అర్హులు ఉన్నారు. ఇతర వివరాలకు 9440774519, 8309090406 నంబర్లను సంప్రదించాలని అధ్యక్షులు అక్కులప్ప సూచించారు

## ఎన్డీఏ కూటమితోనే కేంద్ర రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు

**– కూటమి ఆవశ్యకతను ప్రజలకు వివరించాలి – కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన నాయకులు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దేశ సమగ్రత, సార్వ భౌమత్వ పరిరక్షణ, స్వయం సమృద్ధి, కేంద్ర రాష్ట్రాల ఉజ్వల భవి ష్యత్తుకు ఎన్డీఏ కూటమి అవశ్యకత ప్రస్తుత తరుణంలో ఎంతో అవసరమని, కూటమి ఆవశ్యకతను, రాష్ట్రం లో నెలకొన్న ప్రస్తుత దారుణ పరిస్థితులను, భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని శుక్ర వారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్య కర్తల ఆత్మీయ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి బీకే పార్థసారథి, కదిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎమ్మెస్ పార్థసారథి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అవినీతి రహిత పాలన దేశ సమగ్రత వికసిత భారత్ లక్ష్యంగా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, భవిష్యత్ తరాల ఉజ్వల భవి ష్యత్తు రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సంక్షేమంపై విజన్ ఉన్న నాయ కుడు చంద్రబాబు, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధత, విలు వలతో కూడిన రాజకీయాలు చేసే పవన్ కళ్యాణ్ ల అపూర్వ కలయికతో కేంద్ర సహాయంతో రాష్ట్రం అభివృద్ధిలో ప్రథమ స్థానం చేరు తుందన్నారు. గతంలో జనసేన పార్టీ మద్దతుతో బిజెపి, తెలుగుదేశం పార్టీల కూటమి పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఎటువంటి విభేదాలు వైశ్యామ్యాలకు తావు లేకుం డా పాలన అందిం చడం జరిగిందన్నారు. ప్రస్తుత వైకాపా దౌర్జన్య దోపిడీ ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా అభివృద్ధి పథంలో ముందు వెళ్తున్న రాష్ట్రం అన్ని రంగా లలో వెనకబడింది అన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు దౌర్జన్యాలు చేయడం, వనరులను దూచు కోవడం, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వైకాపాల నలో జరిగిందన్నారు. వెనుకబడిన రాయలసీమ సమగ్ర అభి వృద్ధి కోసం తెలుగు దేశం పార్టీ పట్టిసీమ నిర్మించి రాయలసీమ సాగునీటి అవసరా లను తీర్చడం జరిగిందన్నారు. హంద్రీనీవా ద్వారా చిత్తూరు వరకు సాగునీరు అందించ డానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పన కోసం కియా పరిశ్రమ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. తద్వారా 50వేల మందికి



ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించింద న్నారు. కియా పరిశ్రమ కోసం 670 ఎకరాల భూమి సేకరించి భూ నిర్వాసితులకు రాష్ట్రంలోనే ప్రథమం గా 10 లక్షల పైగా పరిహారం అందించడం జరిగిందన్నారు. హిందూపురం పార్ల మెంటు స్థానానికి గతంలో ఎంపీగా జిల్లా పరిషత్ చైర్మన్గా బాలనాదక్షిత చూపిన బీకే పార్థసారధిని టిడిపి అభ్యర్థిగా నిలపడం జరిగిం దన్నారు. అరాచకాలకు నిలయమై అభివృద్ధికి దూరమైన ధర్మవరం నియోజక వర్గ సమగ్ర అభివృద్ధి, ప్రశాంత వాతావరణ కల్పన కోసం జాతీయ పార్టీలో కేంద్ర స్థాయిలో ఉంటూ ఉన్నత స్థాయి నాయకులతో పరిచయాలు కలిగి, అభి వృద్ధి పట్ల నిబద్ధత కలిగిన బీసీ సామాజిక వర్గానికి చెందిన సత్య కుమార్ యాదవ్ ను బిజెపి అభ్యర్థిగా నిలపడం జరిగిం దన్నారు. బీసీ సామా జిక వర్గానికి చెందిన నాయకులను అన్ని వర్గాల వారు ముఖ్యం గా బీసీ సామాజిక వర్గం వారు అండగా నిలవాలని వారు కోరారు. అధికార పక్ష నాయకులు కొట్రాలకు కుతంత్రాలకు ప్రలో భాలకు గురి చేయ డానికి ప్రయత్నిస్తారని ప్రతి ఒక్కరూ అప్రమ త్తతో ఉంటూ ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్, మండల కన్వీనర్ ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు మనోహర్, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి రమేష్ బాబు, సోమల ప్రకాష్, కనుమ చంద్ర, ముక్తాపురం సర్పంచ్ హరి, అస్వర్త రెడ్డి, పతి రెడ్డి, గోపాల్ రెడ్డి, గొడ్డుమర్రి మురళి, జానీ, గంగాధర్, పలురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ఎన్నికల ప్రచారం

**- కందికుంటకు అడుగడుగున బ్రహ్మార థం పడుతున్న ప్రజలు**
**- ఎన్నికల ప్రచారంలో కదిలిస్తు న్న గ్రామస్తులు**
**-ఎన్నికల్లో ఆదరిస్తే మీ రుణం తీర్చుకుంటా**
**-ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** కదిరి నియోజవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ విస్తృ తంగా ఎన్నికల ప్రచారం చేపడు తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యా ప్తంగా ఎన్నికల ప్రచా రంలో దూకుడు పెం చారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా శుక్రవారం గాండ్లపెంట మండలంలోని గొల్లపల్లి, కటారు పల్లి, కటారుపల్లి క్రాస్, ద్వారా నాల, జులుకు వారిపల్లి, కోటపల్లి, మద్దివారిగొంది లో టిడిపి శ్రేణులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కూటమి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమా లను విస్తృతంగా వివరిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల ప్రచారంలో స్వచ్ఛందం గా ఆయా గ్రామస్తులు కదిలి వస్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటకు అడు గడుగునా అపూర్వ స్వాగతం పలుకుతూ ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో తీవ్రంగా నష్టపోయా మని గొల్లపల్లి , కటారుపల్లి గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. ఎన్ని కల్లో ఓటుతో వైసిపికి గట్టిగా బుద్ధి చెబుతామని ఓటర్లు శపథం చేశారు. ఈ సంద ర్భంగా కందికుంట



వెంకటప్రసాద్ మాట్లా డుతూ ఎన్నికల్లో ఆదరిస్తే జీవితాంతం మీకు రుణపడి ఉంటా ను అని మీ రుణం తీర్చుకుంటానని తెలిపారు. వైసిపి పాలనలో రాష్ట్రం దివాలా తీసింది అని, జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాధి తులేని విమర్శలు గుప్పించారు. మరోసారి మోసం చేయడానికి ప్రజల్లోకి వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రా న్ని కాపాడుకోవాలనే సంకల్పంతో బిజెపి ,జనసేనతో పొత్తు పెట్టుకున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కూటమి అధికారం చేపట్టిన తర్వాత పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి కార్యక్ర మాలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు , కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ... ఏవైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురండి

**- స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలే మా లక్ష్యం - ఆత్మకూరు మండలం పంపనూరులో ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎన్నికల వేళ... ఏవైనా ఇబ్బందు లు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆత్మకూరు మండలం పంపనూరులో కేంద్ర సాయుధ బలగాలచే నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ లో ఎస్పీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్పీ ప్రజలతో మాట్లాడారు. స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలే మా లక్ష్యమన్నారు. నిర్భయంగా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు. గోడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు సి.ఐ నరేంద్రరెడ్డి, ఎస్సై మునీర్



అహ్మద్, కేంద్ర సాయుధ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామీణ రోడ్లు వేసి ప్రజలకు
# ఇబ్బందులు లేకుండా చూస్తాం

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కంబదూరు మండలం అయ్యంపల్లి, నర్సీపురం కురాకులపల్లి గ్రామాల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు కోడలు ఇషిత, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రోడ్లన్ని గుంతలమయమై చాలా అద్వానా స్థితిలో ఉన్నాయని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ రోడ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాటిని నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా సీగుస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మైనింగ్ లోడింగ్, అన్లోడింగ్ పనులు చేస్తేనే అభివృద్ధి

### స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు, బిఎం నాదల్



**డి. హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో మైనింగ్లోడింగ్, అన్లోడింగ్ పనులు చేస్తేనే అభివృద్ధి అని ప్రజలకు గ్రహించాలి. సోమలాపురం గ్రామానికి 1000మీటర్ల దూరంలో ఉన్న రైల్వే స్టేషన్ నందు మైనింగ్ లోడింగ్ అన్లోడింగ్ పనులు సంవత్సరాలకు కొద్ది జరుగుతున్నాయి. ఈ పనులు జరగడం వలన జీవన ఉపాధి గల కార్మికులు, డ్రైవర్లు, టిప్పర్ యజమానులు, ఉపాధి, రైల్వే శాఖకు, ప్రభుత్వానికి, మండలానికి అభివృద్ధి జరుగుతుందని వీటి ఆపే ప్రయత్నం చేయకూడదని స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు బి.ఎం నాదల్ తెలియజేశారు. దుమ్ము ధూళి వలన విద్యార్థులకు, ప్రజలకు, రైతులకు ఎలాంటి అనారోగ్యాలు కాకుండా వెదజల్లకుండా పలు చర్యలు తీసుకోవాలని మైనింగ్ అన్లోడింగ్ అధికారులకు తెలియపరిచారు. పలు రైతులకు వారి భూములకు పంటలకు ఎలాంటి పంటలకు నష్టం కాకుండా ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటే మంచిది అని పత్రిక ప్రకటన ద్వారా ప్రజలకు బిఎం నాదల్ తెలియపరిచారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సత్తా చాటిన పేద విద్యార్థులు

**అమడగూరు, మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని శీతిరెడ్డిపల్లి సమీ పంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఇంటర్ ద్వితీయ సంవ త్సరంలో 24 మందికీ గాను 21 మంది (87 శాతం)ఉత్తీర్ణత, మొదటి సంవత్సరం లో 51 మందికీ గాను 45 మంది (88 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవ త్సరం విద్యార్థిని బి.ఐశ్వర్య సి.ఇ.సి గ్రూప్ లో 942/1000 మార్కులతో అగ్ర స్థానంలో నిలిచింది. పి.శోభన (బై.పి.సి) గ్రూప్ లో 914/1000 మార్కులు సాధిం చింది. మొదటి సంవ త్సరం లో నూర్ మహమ్మద్ ఎం.పి. సి.గ్రూప్ లో 428/ 470, ఎస్. సమీర్ బై.పి.సి. గ్రూప్ లో 398/440 మార్కులు సాధించారు. కళాశాల లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్ శ్రీ ప్రభాకర్ విద్యార్థులను అభినందనలు తెలిపా రు.అలాగే ఈ ఫలితా ల కోసం కృషి చేసిన అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు.

## త్రైత్ర సిద్ధాంత క్యాలెండర్ ఆవిష్కరణ



**ఓబులదేవరచెరువు మేజర్ న్యూస్ :** త్రైత్ర సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ ను శుక్రవారం మండల కేంద్రంలో తహసిల్దార్ ఎంపీడీవో ఇలా చేతులు మీదుగా త్రైత్ర సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఉంట్ల వారి పల్లి కమిటీ అధ్యక్షులు ఆదినారాయణ ఆవిష్కరింప చేశారు. సభ్యులు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాల సూచికలు ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం లో రూపొందించడం జరిగిందన్నారు. కార్య క్రమంలో బి గణేష్, రంగప్ప,రాజు, తిరు పతయ్య, జయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జనం మెచ్చేలా జగన్ పాలన



**గమ్మగట్ట మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం పరిధిలోని కలుగోడు గ్రామంలో రాయదుర్గం నియోజకవర్గం మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు వైసీపీ పార్టీ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు మెట్టు విశ్వనాథ రెడ్డికి వైఎస్సార్సీపీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరడంతో ప్రజలు తమ అభిమానాన్ని ఊరూరా చాటుకుంటున్నారు. ఇంటింటికి వెళ్లినప్పుడు జగనన్న ప్రభుత్వంలో మేము చాలా లబ్ధి పొందామని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మనం ఎప్పుడూ లబ్ధి పొందలేదని ప్రజలు తెలిపారు. తప్పకుండా ఫ్యాను గుర్తుకే ఓటు వేస్తామని, మెట్టు విశ్వనాథ్ రెడ్డి దగ్గర ప్రజలు తెలపడం జరిగింది. ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం లో అందించిన సంక్షేమ పథకాలను మెట్టు విశ్వనాథ్ రెడ్డి వివరించారు. అవ్వతాతలను, ప్రజలను ఆప్యాయంగా పలకరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ని చేసుకుంటేనే ఇలాంటి గొప్ప పథకాలు అందుతాయని స్థానిక ప్రజలకు మెట్టు విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కవిత, మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి , తాళ్లకెర వీరభద్ర రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, గోనబావి ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ భవాని, మాజీ జెడ్పిటిసి వన్నప్ప, బేలోడు రామాంజనేయులు, ఎస్ఎస్ఎల్ రాష్ట్ర కార్యదర్శి బి టి పి గోవిందు, రాజు, ఎంపీటీసీలు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు మండల సచివాలయం కన్వీనర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వైసిపి నుండి టిడిపిలోకి 300కుటుంబాలు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో చేరిక

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం 10, 12వ వార్డుల నందు కథలగేరి మారెమ్మ దేవాలయం వద్ద కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం మరియు పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, కతల రుద్రాక్షల మారెన్న తమ్ముడు, కొడుకు కతల రుద్రాక్షల మహేష్, కతల రుద్రాక్షల మారెన్న కొడుకు వెంకటేష్ సమక్షంలో వైస్సార్సీపీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి 300కుటుంబాలు స్వచ్ఛందంగా చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గుమ్మనూరు జయరాం పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బేడబుడగ జంగాల కాలనీ లోకి ప్రవేశించిన గుమ్మనూరు జయరాంకి కాలనీ వాసులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలన మరియు గుమ్మనూరు జయరాం మీద అభిమానంతో పార్టీలో చేరుతున్నాం అని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన కచ్చితంగా గుమ్మనూరు జయరాంను గెలిపించి తీరుతాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, కేసీ హరి, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి గుంతకల్లు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు 10, 12వ వార్డుల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సురేష్ రెడ్డి



**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన కేంద్రం నందు శుక్రవారం నాడు రక్తహీనత తో బాధపడు తున్న ఓ చిన్నారికి స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సురేష్ రెడ్డి (బి పాజిటివ్) రక్తదానం చేసి మానవీయతను చాటుకున్నాడు.అదేవిధంగా ఆయన ఇప్పటివరకు 19 సార్లు ఆయన రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో శస్త్ర చికిత్సలకు, కాన్పులకు, తలసీమియా బాధితులు కు బ్లడ్ చాలా అవసరం అని, ప్రస్తుతం వేసవికాలంలో అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో లేక ఇతరులు ఇబ్బంది పడకూడదని, అందువలన యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం చేసిన సురేష్ రెడ్డిని పలువురు పాత్రికేయులు,ప్రజా ప్రతినిధులు, మానవతా వాదులు అభినందించడం జరిగింది.

## పెద్దమ్మ దేవి పూజా కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి



**సత్యసాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు టౌన్ నందు గల శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారికి పసుపు కుంకుమ వడిబియ్యం, సమర్పించారు. శుక్రవారం ఈ కార్య క్రమంలో దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణ రెడ్డి, మరియు హిందుపూర్ పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ పాల్గొన్నారు. అనంతరం శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మళ్ళీ 2024 లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యే కావాలని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలి అని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన గ్రామీణ విద్యార్థులు



**నల్లమాడ, మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రభంజనం సృష్టిం చారు. సత్య సాయి జిల్లా నల్లమాడ మండ లం బొగ్గలపల్లి గ్రామా నికి చెందిన బసెట్టి నాగరాజు, నాగలక్ష్మిల కుమారులు బస్సెట్టి కార్తీక్ ఎంపీసీ గ్రూపులో 461/470 మార్కులు సాధించారు. అదే విధంగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాన బాల ఆనంద్ కుమార్ సుగుణమ్మల దంపతుల కుమారుడు విష్ణు ఎంపీసీలో440 /470 మార్కులు సాధించాడు. అదే విధంగా బసెట్టినిఖిల్ సాయి బైపిసి గ్రూపు నందు 418/440 మార్కులతో ప్రభం జనం సృష్టించడం జరిగింది. వీరు విజయ వాడ చైతన్య తిరుపతి చైతన్య కాలేజీలో విద్యనభ్యసిస్తున్నారు. అధికమార్కుల సాధించడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ,ఉపా ధ్యాయులుపలువురు వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో యాడికి మండలంలోని పలు సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ స్టేషన్లు, పికెట్లను తనిఖీ చేసిన సెబ్ అదనపు ఎస్పీ

### - ప్రజలతో సమావేశమై పలు సూచనలు చేసిన ఏఎస్పీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ యాడికి మండలంలోని పలు సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ స్టేషన్లు, పికెట్లను తనిఖీ చేశారు. యాడికి సి.ఐ నాగార్జునరెడ్డితో కలిసి క్రిటికల్ పోలింగ్ స్టేషన్లయిన యాడికి, కోనుప్పలపాడు, గుడిపాడు, నిట్టూరు, వేములపాడు, వెంకన్నపల్లి, రాయలచెరువు, చందన గ్రామాలలో పర్యటించారు. గ్రామాల్లో ఉన్న తాజా పరిస్థితులను సమీక్షించారు. ఎలాంటి అల్లర్లు, గొడవలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సి.ఐ కు సూచించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి అక్కడున్న సౌకర్యాలు పరిశీలించారు. వెంకన్న పల్లి మరియు కోన ఉప్పలపాడు గ్రామంలో ఉన్నటువంటి పోలీస్ పికెట్లను విసిట్ చేశారు. గ్రామాల్లో నిత్యం అప్రమత్తంగా ఉంటూ తాజా సమాచారాని సేకరించాలన్నారు. తద్వారా ఏవైనా ఘటనలు తలెత్తకుండా ముందస్తుగా అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. నార్భయంగా ఓటు వేయాలని కోరారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సూర్య
శనివారం
॥ 13 ఏప్రిల్ 2024 ॥
www.suryaa.com
ANANTAPURAMU PUTTAPARTHI
అనంతపురము శ్రీ సత్యసాయి

## సీజనల్ వ్యాధులపై అవగాహన

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జోగన్న పేట పంచా యతీ బొమ్మిరెడ్డి పల్లి లో మండల వైద్యాధి కారిణీ కల్పనా రెడ్డి ఆదేశాలు మేరకు ఆరోగ్య సిబ్బంది ప్రతి శు క్రవారం డ్రై కార్య క్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంటింటా కలియతిరు గుతూ డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు, బోదకాలు వంటి అంశా లపై అవగాహన కల్పించారు. ఎ.ఎన్ ఎం. షరిపా. ఎంపిఎచ్వో మాది రి, మలేరియా సబ్ యూ నిట్ రామంజినేయు లు, ఖాన్, ఆశా కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

### క్విజ్ పోటీలలో అనంత మెడికోలకు

## రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి

**- అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జాతీయ సామాజిక వైద్యశాస్త్ర విభాగపు శాఖ (ఐ ఏ పి ఎస్ ఎం) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య విద్యార్థులకు నిర్వహించే క్విజ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ద్వితీయ స్థానాన్ని ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురం పొందడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. ఈ పోటీలలో 6000 రూపాయల బహుమతిని పొందిన డాక్టర్ హర్షిత, డాక్టర్ నవీన్, డాక్టర్ మౌనికలను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు అభినందించారు. అనంత వైద్య కళాశాలలో నిర్వహించిన పోటీలలో కళాశాల ప్రథమ స్థానాన్ని,మరియు ప్రైజ్ మనీ మెడల్ ప్రథమ స్థానాన్ని కూడా గీతా సాహితి సాధించారు. వీరందరినీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు, సామాజిక వైద్యశాస్త్ర ప్రధాన విభాగాధిపతి డాక్టర్ తెలుగు మధుసూదన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నిహారిక, డాక్టర్ సుష్మ, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

## పోలీసుల విస్తృత దాడులు - రూ. 2.65 లక్షలు స్వాధీనం

**- సీజ్ చేసిన నగదును అనంతపురం అర్బన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగింత**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం డి ఎస్ పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో ఈ దినం అనగా 12.04.2024 శుక్ర వారం న టూటౌన్ సిఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఎస్ ఐ రుసింద్ర బాబు మరియు పోలీసు సిబ్బంది స్థానిక నాయక్ నగర్ రైల్వే గేటు సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో అనంతపురానికి చెందిన రామాంజనేయులు మారుతి నగర్ అను వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 2.65 లక్షల నగదు తీసుకెళ్తున్నాడు. టూటౌన్ పోలీసులతో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం రాఘవేంద్ర , శివ అలాగే వీడియో సర్వేలెన్స్ టీం బృందాలు తనిఖీలు చేపట్టి రూ. 2.65 లక్షల నగదు సీజ్ చేసి అనంతపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు.

## ఇప్పేరు గ్రామంలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం..

కూడేరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇప్పేరు, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆమెతో కూడిన కరపత్రాలను పార్టీ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిఖిల్ రెడ్డి అవినాష్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అమర్ నాథ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి సోనియా శీనా రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు రెగటి చిన్నప్ప పోసా రాము ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మురళి సుధాకర్ బాబూసాహెబ్ చెట్ల రాముడు నిలకంఠరెడ్డి చరణ్ రెడ్డి వంశీ రాజశేఖర్ కామ్యూనిస్ట్ సీనియర్ నాయకులు నగేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధే.. మా ప్రచార అస్త్రాలు

**- నా వెంట నడిచిన వారికి జీవితాంతం రుణపడి ఉంటాను**

**- చంద్రబాబు సూపర్ సిక్స్ కాదు.. సూపర్ డజన్ హామీలు ఇచ్చిన ఆయనను ప్రజలు విశ్వసించలేదు**

**- మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి - మీడియా సమావేశంలో కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి**

**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశ్వసనీయతకు మారుపేరని.. ఈ ఎన్నికల్లో సంక్షే మం, అభివృద్ధిలే మా ప్రచా ర అస్త్రాలుగా భావిస్తు న్నామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి పేర్కొ న్నారు. శు క్రవారం ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్, మాజీ మంత్రి షాకీర్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషాతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొని పూల శ్రీనివాసులు రెడ్డికి అభినంద నలు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడు తూ నియోజకవర్గ ప్రజలు తనపై నాపై నమ్మకం తో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో గురుతర బాధ్యతలు అప్పగించడానికి కార కులైన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, బి.ఎస్ మక్బుల్ తో పాటు మా పార్టీ అధ్య క్షులు వైయస్ జగన్మో హన్ రెడ్డిలకు మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. గత 15 సంవత్స రాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న ఏ పదవి లేకున్నను నన్ను గుర్తించి నా వెంటే నడిచిన నా అభిమా నులు, మిత్రులకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొ న్నారు. ఈ సుదీర్ఘ రాజకీయ ప్రయా ణంలో నా భుజాన మోస్తున్న జెండా బరువెక్కితే భుజం మార్చుకున్నానే తప్ప కింద దించాలన్న ఆలోచన కూడా ఏనాడు రాలేదన్నారు. ప్రస్తుతం మా నాయ కుడు తన నాయకత్వ లక్షణాలను నిరూపిం చుకొని కేవలం సంక్షే మం మాత్రమే ఇస్తు న్నానని చెప్పడమే కాకుండా రాష్ట్ర ప్రజలను గౌరవిస్తు న్నామని సంకేతా న్నిచ్చిన సీఎం జగన న్నకు కదిరి నియోజక వర్గంలో ముచ్చటగా మూడోసారి జెండా ఎగరవేసి బి.ఎస్ మక్బూల్ ను



గెలిపించి కానుకగా అందిస్తామని తెలిపారు. గతంలో వాలంటీర్లను కొని సంచులు మోసే వారని, ఇంట్లో మగ వాళ్ళు లేనప్పుడు ఆడవాళ్లను ఇబ్బం దులు గురి చేస్తున్నా రని ఆరోపణలు చేసిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు నేడు వాలంటీర్లకు 10,000 గౌరవ వేతనం ఇస్తామని మాయ మాటలు చెబుతు న్నారు. సూపర్ సిక్స్, సూపర్ డజన్ అని బూటకపు హామీలు ఇచ్చి నిజం మాట్లాడితే చావు తప్పదనే చంద్రబాబుకు, ఆచరణ సాధ్యమయ్యే హామీలు ఇచ్చి 100% అమలు చేసే మా నాయకుడు జగన్మోహా న్ రెడ్డికి వ్యత్యాసం గమని రాబోయే ఎన్నిక లలో నిర్ణయం తీసుకొని ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతు న్నాను. ఈ సమావే శంలో బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, మున్సి పల్ వైస్ చైర్మన్ అజ్జు కుంట రాజశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకు లు పరికి సాదిక్ భాషా, వేమల ఫయాజ్, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ రాష్ట్రంలో జగనన్న పాలనే..

**- వైసీపీని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారు - ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందని.. ప్రజలం దరూ మరో మారు జగనన్న పాలన కోరుకుంటున్నారని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వైసిపి నాయకులు కృష్ణ సుమంత్ రెడ్డి తో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రతి గడపకి వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఇప్పటికే రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం పేరుతో చేపట్టిన బస్సు యాత్రకు విశేష స్పందన వస్తోందని, మళ్లీ జగనన్నకి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధమైనట్లు ఎమ్మెల్యే తెలియజే శారు. చంద్రబాబు నాయుడు ఎన్ని భూటకపు హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్,



బిజెపితో కలిసి జగన్మోహన్ రెడ్డిని నిలువరించాలని ప్రయత్నం చేస్తున్నారని వారి ఆశలు అడియాసలేనని ఈ విషయాన్ని గుర్తించుకో వాలని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటు న్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయలసీమ ఎస్ టి సెల్ అధ్యక్షులు డి. రమేష్ నాయక్ మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీకి ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు..

**- గత పాలనకు, జగనన్న పాలనకు తేడా గుర్తించాలి... శింగనమల వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు**

గార్లదిన్నె మేజర్ న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు అని, ప్రతిఒక్కరూ " ఫ్యాన్" గుర్తుకు ఓటు వేయాలని శింగనమల వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజ నేయులు పిలుపునిచ్చారు. యల్లనూరు మండలం కోడుమూర్తి, చిలమకూరు, అచ్యుతాపురం, బొప్పేపల్లి, వాసాపురం, కూచివారి పల్లి గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులతో కలసి ఆయన నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ జగనన్న చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించారన్నారు. గత పాలనకు, జగనన్న పాలనకు తేడా గుర్తించి, గడప వద్దకే సంక్షేమం కావాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. రానున్న ఎన్నికల్లో " ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ కరపత్రాలు



అందజేశారు. ఏ గ్రామానికి వెళ్లినా సంక్షేమ పథకాలు అందుతు న్నాయని రానున్న ఎన్నికలలో జగనన్నకు తమ ఓటు వేస్తామని ప్రజలు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం
॥ 13 ఏప్రిల్ 2024 ॥
గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల
ANANTAPURAMU
www.suryaa.com
అనంతపురము

## ఇంటర్మీడియట్ ఫలితాలలో పిఆర్‌కె జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం ప్రకటించిన 2023 బి24 ఇంటర్మీడియట్ ఫలితాలలో అనంతపురం పి ఆర్ కె జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఎస్ హెచ్ సుస్మిత రాణి (466), షహనాజ్ బి(459) లావణ్య (402) మార్కులు సాధించి సత్తా చాటారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో టి. నిహారిక (894) సాయి మహిత (871), షఫీ నా తాజ్ (862) మార్కులు సాధించి సత్తా చాటారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ మానసా దేవి, కరస్పాండెంట్ చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు.

## రికార్డు బద్దలు కొట్టిన గార్లదిన్నె కస్తూర్బా విద్యార్థులు..

### విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో కస్తూర్బా విద్యార్థుల సత్తా.. ప్రిన్సిపల్ నాగసత్య



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూరి బాలిక పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు 2023-2024 మొదటి ద్వితీయ సంవత్సరం శుక్రవారం ఫలితాలు విడుదలయ్యాయి. గార్లదిన్నె పిఎస్‌టిటి సిపిఆర్ ఈ స్కూల్ టీచర్ ట్రైనింగ్ కోరుచున్నందు మొదటి సంవత్సరం 30 మంది విద్యార్థులు గాను 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 84% విత్తీర్ణత ఫలితాలు సాధించారు ద్వితీయ సంవత్సరంలో 11 మంది విద్యార్థులకు గాను 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.రెండవ సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ నాగసత్య తెలిపారు. వీరిలో మొదటి సంవత్సరం సృజన 460 /500, ఎస్ శ్రీ దీపిక 4503 మనీషా 450. రెండవ సంవత్సరం శృతి 947 /1000,లికన 937 హేమలత 901 మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయాలను సాధించిన గార్లదిన్నె కస్తూర్బా విద్యార్థులు ను ప్రిన్సిపల్ నాగసత్య పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించిన కేజీబీవీ విద్యార్థులు





**కూడేరు, మేజర్ న్యూస్:** కూడేరు కస్తూర్బా గాంధీ విద్యాలయం ఇంటర్మీడియట్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవ త్సరంలో 31 మంది పరీక్షలు రాయగా 31 మంది పాస్ అయ్యారు. కాలేజీ ఫస్ట్ గా బోయ మానస 963, వైశాలి 957, వెన్నెల 952 మార్కులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 90 శాతం ఉత్తీర్ణత నమోదయింది. 30 మంది పరీక్షలకు హాజరు కాగా 27 మంది ఉత్తీర్ణత సాధించారు. శిరీష, లావణ్య, కావ్య మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపల్ ఉమాదేవి తెలిపారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ లోపల చలివేంద్రం ప్రారంభించిన యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఆర్టీసీ బస్టాండ్‌లో తమ ప్రయాణం నిమిత్తం ప్రతిరోజు వందలాది మంది ప్రయాణికులు బస్టాండ్ లో వేచి ఉంటారు. వీరికి కనీసం త్రాగడానికి నీళ్లు కూడా ఆర్టీసీ యాజమాన్యం ఏర్పాటు చేయలేదు. అసలే ఎండాకాలం ఎండలు మండుతుండడంతో పేద మధ్య తరగతి ప్రజలు త్రాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో త్రాగునీరు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిబ్బంది మరియు రాయదుర్గం డిపో మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ తాగునీరు అందిస్తాం

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం భైరసముద్రం గ్రామంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సతీమణి రమాదేవి, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తాగునీరు కూడా అందించలేని దౌర్భాగ్యస్థితిలో ఉందని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి కుళాయి వేయించి మంచినీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటార్లకు
# మీటర్లు బిగించడం దుర్మార్గపు చర్య

### వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తే పగలగొడతాం

### ఏపీ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం చాయాపురం గ్రామంలో రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత దుర్మార్గపు చర్యగా ఏపీ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. శుక్రవారం మనోహర్ మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపాలనలో ముఖ్యమంత్రి జగన్ రైతుల శ్రేయస్సు కోసం కృషిచేసిన పాపాన పోలేదని, మోటార్లకు మీటర్లను బిగించి వారిపై ఆర్థిక భారాన్ని మోపడం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు రైతులకు మంచి జరిగే నిర్ణయాలు తీసుకోవాలి తప్ప వారిని ఇబ్బందులకు గురిచేసే చర్యలు సరియైనవి కాదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లను బిగించే నిర్ణయాన్ని విరమించుకోవాలని తెలిపారు. లేదంటే కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అప్పటికి ప్రభుత్వ నిర్ణయంలో మార్పు రాకపోతే మీటర్లను ధ్వంసం చేసే కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## 12 వేల మంది ఉద్యోగులకు
# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

⏩ మొదటి పేజీ తరువాయి

తెలుసుకొని ఎలా పరిష్కరిస్తున్నారు అని ఆరా తీశారు. ఎస్ఎంఎస్‌లు, వాట్సప్, సి విజిల్, 1950 కాల్‌సెంటర్లకు వస్తున్న ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆర్వోలను ఆదేశించారు. నగదు, మద్యం, ఇతర సామగ్రి అక్రమ తరలింపులపై నిఘాపెట్టాలన్నారు. సీజర్ల సంఖ్య పెంచాలన్నారు. ఏ చిన్న సందేహం వున్నా నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల అధికారులు శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పిఓ, ఏపిఓ, ఓపిఓ లకు ర్యాండమైజేషన్ అయిన తర్వాత వారికి నియోజకవర్గం కేటాయించడం జరుగుతుందని, మే 4,5 తేదీ నుండి రెండో విడత పిఓలు,ఏపిఓలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత నియోజకవర్గాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఓపిఓలకు మే నెల 7, 8 తేదీలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు, అత్యవసర సేవలకు సంబంధించిన పోలింగ్ సిబ్బందికి మే నెల 8 తేదీన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 16వ తేదీ నుండి దివ్యాంగులు,85 సంవత్సరాల పై బడ్డ వారు ఇంటి వద్ద నుండి ఓటు హక్కను వినియోగించు కొనడానికి ఈ నెల 21 నుండి 23 వరకు బిఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి వారి ఇష్టా ఇష్టాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సాధ్యమైనంత వరకు పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని, పూర్తిగా బెడ్ పై ఉన్న వారు,నడవలేని వారికి ఇంటి నుండి ఓటు వేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మే 5వ తేదీ నుండి పదో తేదీ వరకు పై కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత ఆర్వోలు ఈనెల 20వ తేదీ లోపు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ అందజేయాలని తెలిపారు. ఈనెల 24 ,25 తేదీలలో ఎన్నికల అబ్జర్వర్లు జిల్లాలో పర్యటించునన్నారన్నారు. అందుకు అవసరమైన నోట్స్ సిద్ధం చేసుకోవాలని ఆర్వోలను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోహిందూపురం నియోజకవర్గానికి సంబంధించి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, మడకశిర ఆర్డీవో గౌరీ శంకర్ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నోడల్ అధికారులతో మాట్లాడుతూ పూర్తిస్థాయిలో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని తెలిపారు. అనంతరం శిల్పారామం సంబంధించిన క్యాలెండర్ జు జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికలకు సంబంధించిన 27 మంది నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధం ఓ బూటకం

⏩ మొదటి పేజీ తరువాయి

ఐదేళ్లలో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిందే కానీ తగ్గిన ధాఖలాలు లేవన్నారు. మద్యం మాఫియా ద్వారా "జె గ్యాంగ్ " లక్ష కోట్లను అప్పనంగా కొట్టేసిందని ఆరోపించారు. మద్యం బ్లాక్ మార్కెట్ అమ్మకాల డబ్బు అంతా తాడేపల్లి ప్యాలెస్ కు తరలిపోయిందన్నారు. పైగా మద్యం అమ్మకాల మీద వచ్చే ఆదాయాన్ని కూడా జగన్ రెడ్డి మరో ఇరవై ఏళ్లకు తాకట్టు పెట్టాడని విమర్శించారు. జగన్ రెడ్డి జే బ్రాండ్ కారణంగా జంగారెడ్డి గూడెంలో 25 మంది మరణించారని.. రాష్ట్రంలో లక్షలాది మంది అనారోగ్యం పాలయ్యారన్నారు. దీనికి సమాధానం చెప్పాల్సింది కూడా జగన్ రెడ్డేనన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఈ మద్యం లెక్కలు తేలుస్తామని ఆమె స్పష్టం చేశారు.



# చంద్రబాబును నమ్మవద్దు

- ఆయనకు ఇవే చివరి ఎన్నికలు
- జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే మళ్లీ సువర్ణ పాలన
- వైసీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బుల్ అహ్మద్

**తలుపుల, మేజర్ న్యూస్ :** టీడీపీ అధినేత చంద్ర బాబు ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని, ఆయనకు ఎన్నికల చివరివన్నీ, చంద్రబాబు మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బుల్ అహ్మద్ కోరా రు. శుక్రవారం మండలం పరిధిలోని ఓబీఆర్ కొత్తపల్లి, పెన్నబడి వాండ్ల పల్లి, ఓబిఆర్ తాండా, గుడాలగొంది, ఓబుల్ రెడ్డి పల్లి, గరికపల్లి, గ్రామాలలో స్థానిక నాయకుల ఆధ్వ ర్యంలో నిర్వ హించిన ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఏ అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గతంలో వాలం టీర్లను కించపరచిన చంద్రబాబు.. ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధిపొంద డానికి మా యమాటలు చెబుతున్నారని అన్నారు. ఐదేళ్లుగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు. మేం ఎక్క డికి వెళ్లినా సాదరంగా ఆహ్వానిస్తూ తాము జగన్ వెంటే ఉన్నామని అంటున్నారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మళ్లీ సువర్ణ పాలన తెచ్చుకోవ డానికి ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. చెబుతున్నారు. చంద్రబాబు తీరును ప్రజలంతా గమనిస్తున్నారు. 1వ తేదీన ఇంటి వద్దకే అందాల్సిన పింఛన్‌ను అడ్డుకున్న ఘనత చంద్రబాబుదని ప్రజలే అంటున్నారు. గతంలో వాలంటీర్ల అంతు చూస్తామని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. ఊస రవెల్లి కూడా మార్చ లేని రంగులను చంద్రబాబు మారు స్తున్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని స్థానాల్లో వైసీపీ విజయం సాధిస్తాం అని తెలి పారు. "2019లో అధికారం కోల్పోయాక చంద్రబాబు పూర్తిగా ప్రజలకు దూరంగా ఉన్నారు. చంద్ర బాబు ఈ రోజు వాలంటీర్లకు రూ.10 వేలు ఇస్తా మని కల్లిబొల్లి మా టలు చెబుతున్నారు. మొన్నటి వరకు వాలంటీర్లను తిట్టి ఈ రోజు ఎన్నికల్లో లబ్ధి కోసం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు వాలం టీర్లకు ముందుగా క్షమాపణ చెప్పాలి. వాలంటీర్లను చూస్తే గుర్తుకు వచ్చేది జగనే. అవ్వాతాలకు పింఛన్లు కూడా ఇవ్వకుండా చేసిన ఘనుడు చంద్ర బాబు. గతంలో మహిళా సంఘాల రుణాలు, రైతుల రుణాలు మాఫీ చేస్తా నని చెప్పిన చంద్ర బాబు చివరకు వారిని మోసం చేశాడన్నారు. వాలంటీర్లకు రూ.10 వేలు కాదు రూ.50 వేలు ఇస్తామని చెప్పినా నమ్మే పరిస్థితి లేదు. చంద్రబాబుకు, మిత్రపక్షాలకు ఇవే చివరి ఎన్నికలు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివా సరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ భాష, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ లింగాల లోకేశ్వర్ రెడ్డి, ఎంపీపీ రఫీ నాయక్, జడ్పీటీసీ గిరిధర్ రెడ్డి, కన్వీనర్ ఫయాజ్, సీనియర్ నాయకులు కులశేఖర్ రెడ్డి, వివే కానంద రెడ్డి, కుర్లి శివారెడ్డి, మాజీ టెంపు ల్ చైర్మన్ గోపాల్ కృష్ణ, వైస్సార్సీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కొలువు ఒకచోట.. నెలవు మరోచోట

▸▸ మొదటి పేజీ తరువాయి

వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడు. కనీసం వారి గురించి ఎలాంటి సమాచారం వచ్చినా ఎవరన్నా వారి గురించి చర్చించుకున్నా వారిపై ఈయన తీవ్ర స్థాయిలో మండిపోతుంటాడు. దీంతో వారి గురించి మాట్లాడుకోవాలంటేనే ప్రతి ఒక్కరూ భయపడే పరిస్థితి నెలకొంది. దీనికి తోడుగా వారిద్దరూ సబ్ డివిజన్ ఆఫీసులో ఆయా పరిధిలో ఉన్న ఉద్యోగులపై లేనిపోని అవాంతరాలు సృష్టించి వారిని ఇబ్బందులకు గురి చేస్తారనే భయం పెద్ద ఎత్తున పట్టుకుంది. దీంతో వారి గురించి మాట్లాడుకోవాలంటేనే ఆ ప్రాంతంలో భయభ్రాంతులకు గురవుతుంటారు. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో ఉన్నతాధికారి అయినా వారి కంటే ఉన్నత స్థానంలో ఉన్నా వీరికి సలాం కొట్టాల్సిందే... అక్కడ వారి రేంజ్ ఓ స్థాయిలో పెరిగిపోయింది.

### టిడిపి నాయకులే టార్గెట్

రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నాయకులే టార్గెట్‌గా చేసుకొని ఈ ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు మొత్తం వ్యవహారాన్ని నడుపుతున్నారు. ప్రతిపక్ష పార్టీలో యాక్టివ్‌గా ఉన్న నాయకులను పార్టీ కోసం శ్రమించే వారిని గుర్తించి వారిని ఇబ్బందులకు గురి చేయడం వీరి ప్రధాన పని. దీంతోపాటుగా వారి కనుసన్నలపై నిఘా ఉంచడం ఎప్పటికప్పుడు అధికార పార్టీ నాయకులకు వారి వివరాలను చేరవేయడం వీరు చేస్తున్న అత్యంత ఘనకార్యం. వారు పార్టీ కోసం కష్టపడకుండా తప్పుదోవ పట్టించేందుకు వీరు కంకణం కట్టుకున్నారు. వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ వారిని పార్టీ నుంచి దూరం చేయడమే లక్ష్యంగా చేసుకున్నారు. వీరికి అడ్డుకట్ట వేసే వారే లేకపోవడంతో వీరి వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది.

### కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినా....

కేంద్ర ఎన్నికల సంఘానికి ఆ ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లపై ఫిర్యాదు చేసిన వారిని ఎన్నికల సంఘం అక్కడి నుంచి తొలగించమని ఆదేశాలు అందించినా కూడా నిఘా విభాగంలో పనిచేసే ఆ షాడో అధికారి వారిని రక్షించుకుంటూ కంటికి రెప్పలా వ్యవహరిస్తున్నాడు. వారిని బదిలీ చేసిన ఉత్తర్వులు అందించినా వారు కేవలం బదిలీ పత్రాలలో మాత్రమే బదిలీ అయ్యారే తప్ప విధులు మాత్రం ఇక్కడి నుంచే చక్కబెడుతున్నారు. వారి విధుల వ్యవహారం మొత్తం అత్యంత గోప్యంగా ఉంచి మొత్తం వ్యవహారాన్ని చాకచక్యంగా చక్కబెడుతున్నారు. తాడిపత్రి సబ్ డివిజన్ ఆఫీసులో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ ను కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పి పోలీస్ స్టేషన్కు బదిలీ చేసి కూడా ఇక్కడే విధులు నిర్వర్తించేలా గోప్యంగా ఉంచారు. ఈ వ్యవహారాన్ని జిల్లా పోలీస్ పాత బాస్‌కు తెలియకుండా వీరి వ్యవహారం అత్యంత గోప్యంగా ఉంచారు. అదేవిధంగా స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మెడికల్ లీవ్‌లో ఉన్నారా లేక అక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా? అనే అనుమానాలు పెద్ద ఎత్తున కలుగుతున్నాయి. కుందుర్పికి బదిలీ అయిన ఆ హెడ్ కానిస్టేబుల్ పుట్లూరు పోలీస్ సర్కిల్ పరిధిలో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్నాడని దీనికి ఆ షాడో ఉన్నతాధికారి అండదండలు ఉన్నాయని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సంఘం జిల్లా ఉన్నతాధికారులు వారిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందించిశ్రీవ ఎవరికీ అనుమానం రాకుండా ఇక్కడే విధులు నిర్వహించేలా ప్రణాళిక బద్ధంగా మొత్తం వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారు. వీరి వ్యవహారం ఇలాగే కొనసాగితే ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. వీరు రానున్న సార్వత్రిక ఎన్నికలలో అధికార పార్టీకి కొమ్ము కాసేందుకే ఇలాంటి వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసు బాస్ వీరిపై చర్యలు తీసుకొని అక్కడి నుంచి బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు.

# వడదెబ్బపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రతిరోజూ స్టడీ చేయాలన్నారు. పని ప్రదేశాల్లో, పెద్ద కారా?నాల్లో షెల్టర్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలలో ఏం చేయాలి, ఏం చేయకూడదు అనే దానిపై హోర్డింగ్స్, పోస్టర్లు ఏర్పాటు చేయాలని, కలెక్టరేట్లో కూడా ఒక హోర్డింగ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో మంచినీటికి ఎలాంటి ఇబ్బంది ఉండరాదని, నీటి నిల్వలపై నిత్యం మానిటర్ చేయాలని, తాగునీటి సమస్యలకు సంబంధించి కంట్రోల్ రూమ్ కు ఫోన్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ కింద యాక్షన్ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ఉపాధి పనులను ఉదయం ఆరు గంటల నుంచి 12 గంటల వరకు మాత్రమే పనులు చేయించాలని, జిల్లాలోని ప్రతి పంచాయతీలోనూ ఉపాధి పనులు ఖచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. గ్రామపంచాయతీలలో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టెలను నీటితో నింపాలని, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్లు పంచాయతీలతో సమన్వయం చేసుకొని నీటిని నింపే కార్యక్రమం చేపట్టాలన్నారు. వడదెబ్బ నివారణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, మున్సిపల్ ఆర్డీ పీవీఎస్ఎన్ మూర్తి, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, ఎస్డిసి ఆనంద్, డీఎంహెచ్వో డా.ఈబి.దేవి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఏపీఎస్పీడీసీఎల్ ఎడి వివేకానంద స్వామి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనాథ్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, హెచ్ఎల్సీ ఎస్ఈ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కురుబలకు రుణాలు ఇచ్చి
# ఆర్థికంగా ఆదుకుంటాం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్ల కురుబ సోదరులు చూపుతున్న చొరవ ఎనలేనిది, ఇది ఆత్మీయ సమావేశమా లేక విజయోత్సవ సభలా ఉందని, జగన్ ప్రభుత్వం పేరుకు కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి కనీసం కుర్చీ, టేబులు కూడా లేకుండా చేశారు. విదేశీ విద్యకు 10 లక్షలు ఇచ్చేది టీడీపీ ప్రభుత్వం జగన్ ఆ పథకాన్ని రద్దు చేశారు. టీడీపీ ప్రభుత్వంలో కచ్చితంగా వారికి రావాల్సిన ఆర్థిక ప్రోత్సాహకాలు తిరిగి ఇచ్చి కురుబలను ఆదుకుంటామన్నారు. కనకదాస విగ్రహం ఏర్పాటుకు చర్యలు, గుడికట్ల విజత్సవ సభలను ప్రభుత్వం నిర్వహించేలా ప్రయత్నిస్తాం. హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బీకే పార్థసారథి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలోనే కురుబలకు రాజకీయ అవకాశాలు ఇచ్చింది. తెలుగుదేశం పార్టీ కురుబలకు అండగా ఉంటుంది. ఐక్యమత్యంగా కలసి పనిచేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి. గుడికట్ల పూజారులకు, గొరవయ్యలకు కూడా గౌరవ వేతనం ఇస్తామని చంద్రబాబు నాయు డు హామీ ఇచ్చారు. గొర్రెల కాపర్లకు, గొర్రెలకు భీమా ఇస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు మాట్లా డుతూ నియోజకవర్గంలో సమస్యలు చాలా ఉన్నాయి వాటిని పరిష్క రించడమే నా ముందున్న లక్ష్యం. వాటితో పాటు గ్రామీణ రోడ్లు వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. నియోజకవర్గంలో అనారోగ్య బాధితులు కూడా ఎక్కువగా ఉన్నారు, తాగు నీటిని ఇచ్చి సమస్య పరిష్కరిస్తాం. ఎపిఐఐసి తీసుకున్న భూమిలో చంద్రబాబు బాబు కాళ్ళు పట్టుకునైనా కొన్ని పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి కలిస్తాం. ఈ ప్రాంతంలో కచ్చితంగా నర్సింగ్ కలశాల తెచ్చి ఆడపిల్లలు చదువుకు మరింత అవకాశం కల్పిస్తామన్నారు. ఇవన్నీ చేయాలంటే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటువేసి ఎంపీ, ఎమ్మెల్యే లలను గెలిపించి చంద్రబాబు నాయుడి గారిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంచి సర్కిల్ చూసి కనకదాస విగ్రహం ఏర్పాటు చేసి, కనకదాస సర్కిల్ గా నామకరణం చేస్తామని వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని



అభివృద్ధిలో 10 సంవత్సరాలు వెనక్కి నెట్టారని సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేశారని యువతకు ఉపాధి కల్పించడంలో వైసిపి ప్రభుత్వం విఫలం చెందిందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గం లోని 114 చెరువులకు నీరు ఇవ్వడం జరుగుతుందని అన్నారు ప్రతి గ్రామానికి సురక్షిత మంచినీరు సరపర చేస్తామని అదేవిధంగా వృద్ధాప్య పింఛన్ 4వేలకు పెంచి వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తామని 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల గల ఆడబిడ్డలకు నెలకు 1500 రూపాయలు చొప్పున ఏడాదికి 18 వేల రూపాయలు అందిస్తామని యువగలం ద్వారా యువతకు 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఉపాధి లేని నిరుద్యోగులకు నెలకు రూ.3000లు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.1500లు మహిళలకు దీపం పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని ప్రజా సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం నియోజకవర్గ ప్రజలు జాతీయ అధ్యక్షులు అయిన నారా చంద్రబాబునాయుడు గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వ పాలకులు ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ప్రజలకు ఏమి చేశారని మళ్ళీ ఇప్పుడు తిరిగి మీ దగ్గరకు వచ్చి ఇంకొక ఛాన్స్ ఇవ్వండి అని ఏదో చేసి ఉద్ధరిస్తామని ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని వాళ్లతో మీరు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ప్రజలు నమ్మి ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకే రాష్ట్రాన్ని దివాలా తీయించడం జరిగిందని అందుకే బాగా ఆలోచించి కూటమి అభ్యర్థులైన అమిలినేని సురేంద్రబాబును అంబికా లక్ష్మీనారాయణ ను రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కళ్యాణదుర్గం టీడీపీ నాయకులు, కురుబలు పాల్గొన్నారు.

### కార్యకర్తలు కలిసికట్టుగా నడవండి..

పెద్దవడుగూరు, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం తాడిపత్రి సీనియర్ నాయకుడు చవ్వా గోపాల్ రెడ్డి కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావే శంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి ది గెలుపు ఖాయమని ప్రతి ఒక్క కార్యకర్త కలసికట్టుగా నడవాలన్నారు ఎన్నికల సమయంలో చిన్నపాటి సమస్యలు వచ్చినా వాటిని తేలిగ్గా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి తప్ప ఎవరితోనూ మనస్పర్ధలు పెట్టుకోవద్దని ఓటర్లను ప్రలోభాలకు కాకుండా చూడవలసిన బాధ్యత కూడా కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, తీరంపురం నీలకంఠ కోడూరు నీలకంఠారెడ్డి, ఫిరోజ్ బాషా, నారాయణ స్వామి, వెలిగిన ఆదినారాయణ, ఈ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ చందు, పత్తికొండ బాలుతో పాటు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



### టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటరు సెంటర్ (ఎంసిసి) నందు పనిచేయుచున్న టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్ లతో శుక్రవారంసమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలోఎంపీడీవో సుబ్బరాజు అదనపు కార్యక్రమ అధికారి సూర్య ప్రకాష్ హాజరై సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో లేబర్ రిపోర్టింగ్, అవ రేజ్ వేజ్ రేట్, రిపోర్టెడ్ మరియు జనరేషన్, పని ప్రదేశంలో షేడ్, ప్రథమ చికిత్స సదుపాయములు కల్పించుట, జిజిఐక్రింద 7 రిజిస్టర్ ల నిర్వహణ కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్స్ స్వాతి, అరవింద్, విజయ్ కుమార్, నాగేంద్రప్ప, కంప్యూటర్ ఆపరేటర్స్ నిర్మల, అనిల్ కుమార్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఇంటర్ మండల టాపర్‌గా ఆయేషా తనుజ

### ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాల



కనేకల్లు, మేజర్ న్యూస్ : శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో జూనియర్ కళాశాలకు చెందిన ఆయేషా తనుజ మండల టాపరుగా నిలిచారు. బైపిసి మొదటి సంవత్సరం చదివిన మండల టాపర్ గా విలేఖరి అబ్దుల్ రౌఫ్ కుమార్తె అయేషా 440 మార్కులకు గాను 412 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. అలాగే రెండవ సంవత్సరం ఇంటర్ చదువుతున్న ఎంపీసీ మండల టాపరుగా బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన టైలర్ కుబేర కుమార్తె తనుజ 1000 మార్కులకు గాను 927 మార్కుల సాధించి మండల టాపరుగా నిలిచింది. అలాగే ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న మహమ్మద్ కైఫ్ 470 మార్కులకు గాను 440 మార్కుల సాధించాడు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులను ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు ప్రత్యేకంగా అభినందించారు. సందర్భంగా ప్రిన్సిపల్ ఆంజనేయులు మాట్లాడుతూ మొదటి సంవత్సరం బైపిసి లో మండల టాపర్గా అయేషా రావడం, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో తనుజ కూడా మండల టాపర్ గా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోనే రెండవ స్థానంలో జూనియర్ కళాశాల ఉండడం మా అధ్యాపకులు మా విద్యార్థులు పడిన శ్రమే అన్నారు. ఒక కూలి పని చేసుకుంటూ తల్లిదండ్రులు మరోపక్క టైలరింగ్ చేసుకుంటూ తల్లిదండ్రులు ఇంకో పక్క రిపోర్టర్ గా ఉంటూ తల్లిదండ్రులు తమ పిల్లను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి ప్రైవేట్ కళాశాలలకు దీటుగా మేలైన ఫలితాలు సాధించి మా కళాశాలకే వన్నె తెచ్చారన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులను కళాశాలకు రప్పించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా బైపిసి మండల టాపర్ గా వచ్చిన ఆయేషా మాట్లాడుతూ బైపీసీలో కనేకల్ మండల టాపర్గా నాకు మార్కులు వచ్చినందుకు సంతోషంగా ఉంది అలాగే మాపై ఎంతో శ్రద్ధ ఉంచి మా కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మాపై చూపిన అభిమానం మరియు చదువులో వారి పిల్లల లాగే మమ్మల్ని చూస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా ఈ ఫలితాలు రెండో సంవత్సరం ఇంటర్లో కూడా మరింత మెరుగ్గా చదివి మా కళాశాలకు మా తల్లిదండ్రులకు జిల్లాస్థాయిలో పేరు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడొద్దు

### విద్యార్థులకు తల్లితండ్రులు బాసటగా నిలవాలి



నల్లపల్లి విజయ్ భాస్కర్, రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

ఇంటర్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు మానసిక ఆందోళనతో కలత చెంది ఆత్మహత్యలకు పాల్పడం చాలా బాధాకరం అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ విచారం వ్యక్తం చేసారు. కలెక్టర్, ఎస్ పి, ఉన్నత అధికారులు గా ఉన్నవారు కూడా ఏదో ఒక పరీక్షలలో ఫెయిల్ అయినవారే అని గుర్తుచేసారు. ఎంతో ఉజ్వల భవిష్యత్ విద్యార్థులకు ఉందని, క్షణీకావేశం లో నిర్ణయాలు తీసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. విద్యాసంవత్సరం నష్టపోకుండా సప్లిమెంటరీ పరీక్ష ఉంటుందని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇలాంటి సందర్భంలో తల్లితండ్రులు బాసటగా నిలవాలని, ఉపాధ్యాయులు సరైన సూచనలు ఇచ్చి సప్లిమెంటరీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని కోరారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపిద్దాం

### - ఆత్మీయ విందులో పాల్గొన్న జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోతుల గంగాధర్ యాదవ్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన ఎన్డీఏ కూటమి నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేద్దాం అభివృద్ధిని సాధిద్దాం అంటూ నాయకులకు పిలుపునిచ్చారు. అనంతరం పోతుల గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో అరాచక పాలన, అభివృద్ధికి ఆటంకాల కు స్వస్తి పలకాలంటే ఎన్డీఏ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగాఉన్న భూ కబ్జాదారులు, ఫ్యాక్షనిజం అంతం కావాలంటే యువకులు, ఉత్సాహవంతులు, విద్యావంతులు తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి రావాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి ఎన్డీఏ పార్టీ కూటమి అభ్యర్థిని గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం



పోతుల గంగాధర్ యాదవ్ తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన విందులో జెసి అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరీష్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సింగర్ లక్ష్మీనారాయణ జనసేన సమన్వయకర్త కదిరి శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రంగనాథ్ రెడ్డి,రూరల్ మండల అధ్యక్షుడు రాంబాబు ప్రధాన కార్యదర్శి శశానందరెడ్డి రామాంజనేయులు,జనసేన పట్టణ అధ్యక్షుడు నరసింహ చారి,టైలర్స్ కాలనీ తెలుగుదేశం నాయకులు హాజీవలి,కౌన్సిలర్ హుస్సేన్ వలి, శ్రీనివాసుల, పట్టణ టీడీపీ, జనసేన,బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, జెసి అనుచరులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విస్తృతంగా ప్రచారం చేపట్టిన తెలుగు తమ్ముళ్లు

### కాలవ గెలుపునకు కదం తొక్కిన మండల టిడిపి బృందం



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోడిసిల పల్లి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలువ శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జనసేన పార్టీ అధ్యక్షుడు మంజునాథ్ గౌడ, కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ కుమార్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను,రాష్ట్ర అభివృద్ధిలో గత 20 సంవత్సరాలు వెనక్కి నెట్టేసిన రాష్ట్ర రాక్షసి పాలన పోవాలని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకాలకు స్వస్తి పలకాలని ప్రచారంలో కన్వీనర్ ప్రజలకు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో విద్యార్థులకు మహిళలకు ప్రభుత్వ ఉద్యోగులకు నిరుపేద కుటుంబాల సంబంధించిన వ్యక్తులకు లాభం చేకూర్చాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కన్వీనర్ హనుమంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాలని, త్వరలో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో గత ఐదు సంవత్సరాల నుండి అభివృద్ధి నోచుకోకుండా ఉండే ప్రభుత్వానికి స్వస్తి పలికి తెలుగుదేశం కూటమి అభ్యర్థి అయిన కాలువ శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గోడిసెలపల్లి ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రతి ఇంటికి తెలుగుదేశం మేనిఫెస్టోను ప్రజలకు అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాదలూరు మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మొండి మల్లికార్జున రెడ్డి, మైలాపురం బ్రహ్మానంద రెడ్డి, కృష్ణాపురం గంగిరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.





## రాప్తాడులో ప్రకాష్ రెడ్డి అడ్రస్ గల్లంతు

### టిడిపిలోకి వలసలు పెరిగాయి

**ప్రకాష్ రెడ్డి.. రాప్తాడులో నీ పార్టీ ఎక్కడుందో వెతుక్కో**

**నీ దుకాణం సర్దే టైం వచ్చింది.. మాజీ మంత్రి పరిటాల సునీత**

**వైసీపీలో నుంచి టీడీపీలోకి భారీగా వలసలు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ త్వరలో ఖాళీ అవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ప్రతిరోజు వైసీపీ నాయకులు తమ పార్టీలోకి వస్తూనే ఉన్నారని ఆమె అన్నారు. తాజాగా రాప్తాడు మండలం ప్రసన్నయపల్లి పంచాయతీ, ఇందిరమ్మ కాలనీ మరియు కళాకారుల కాలనీలనుంచి 35కుటుంబాల వారు, ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన 8కుటుంబాలు, అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీకి చెందిన 8కుటుంబాల వారు కూడా టీడీపీలో చేరారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మొత్తం 52కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల దౌర్జన్యాలతో సొంత పార్టీ వారు కూడా విసిగిపోయారన్నారు. నమ్మి ప్రకాష్ రెడ్డిని గెలిపిస్తే వారినే ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అందుకే వారంతా తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారన్నారు. అసలు రాప్తాడులో వైసీపీ ఎక్కడ ఉందో వెతుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి...ఇందిరమ్మ కాలనీ, కళాకారుల కాలనీలనుంచి కే.వెంకటప్ప, కే.నాగభూషణ, కే.సన్నా, ఎస్.సురేంద్ర, కే.గురప్ప, ఏ.గంగయ్య, ఎస్.పుల్లన్న, కే.రాము, ఎస్.నడిపన్న, ఏ.నారాయణ, కే.కాటమయ్య, గంగన్న, జి.రామకృష్ణ, ఎస్.అయూబ్, డి.వి.నారాయణ, టి.మనోహర్, యూ.భాస్కర్, ఎస్.రాజేష్, ఏ.దిలీప్ కుమార్, ఎన్.రఘు, యూ.ఎర్రిస్వామి, ఎస్.రామాంజి, పి.బాషా, సి.చంద్రశేఖర్, జి.రమేష్, డి.సురేష్ బాబు, ఎస్. హరికృష్ణ, బి.నాగరాజు, ఎన్.ధనంజయ, బి.చంద్ర, వై.సత్యనారాయణ, కే.రాజేష్, ఎస్.హనుమంతు, బీ.సీ.గంగాధర్, పి చాంద్ బాషా, గోళ్లపల్లి గ్రామానికి చెందిన చల్లా నాయుడు మరియు ఆత్మకూరు మండలకేంద్రానికి చెందిన బండారు ఆంజనేయులు, బండారు లక్ష్మన్న, బండారు సందీప్, సాకే నవీన్ కుమార్, సాకే అక్కమ్మ, సాకే అర్చన, దొడగట్ట హరి, గజ్జల రాము అలాగే పాపంపేట పంచాయతీకి చెందిన మఠం సోమశేఖర శాస్త్రి, మఠం మధుసూదన శాస్త్రి, వడ్డే చంద్రశేఖర్, డానియల్ చెన్నయ్య, శ్రీనివాసులు, సాయి, వేణు, మంగళ మారుతీ తదితరులు ఉన్నారు.

## గెలుపేలక్ష్యంగా 10 కుటుంబాలు వైసీపీలో చేరిక



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలో హుసేనాపురం గ్రామంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ప్రజలకు లబ్ధి పొందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన నాగరాజు, శ్రీరాములు, రమణయ్య, వీరితోపాటుమరో ఐదు కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గెలుపు కోసం తమ సాయ శక్తులతో కృషి చేస్తామని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించుకుంటామని చేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆయుష్ సిబ్బంది..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాకు కొత్తగా నియమితులైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్‌ని ఆయుష్ శాఖ తరపున ఆయుష్ సిబ్బంది శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఆయుష్ అధికారి, అనంతపురం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ రామకుమార్, ఇతర ఉద్యోగులు, మహేంద్ర బాబు, సుధాకర్, సునీల్, యోగా శిక్షకులు కృష్ణవేణి గురు రాజా పాల్గొన్నారు.



## విజ్ఞాన్ విద్యార్థుల విజయ ప్రభంజనం...

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** గత 17 సంవత్సరాలుగా అనంతపురం నగరంలో అగ్రగామిగా వెలుగొందుతున్న విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. తాజాగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అమిష్ సత్య శర్మ 470 మార్కులకు గాను 463, గిరిధర్ కుమార్ 447, గణేష్ కుమార్ 441, కౌసల్య 439, ధనలక్ష్మి 435, మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను మధు 400, 400 మార్కులకు పైన 36 మంది విద్యార్థులు సాధించారని, సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులు గాను అక్షయ రెడ్డి 982, సాయిరాం, శ్రీపాద, నిపున్ సిద్దార్థ, 959, బాలకృష్ణ 958, లక్ష్మీ మనేశ్వర్ 957, అర్షద్ 951, సంగీత 945, సీనియర్ బైపీసీ విభాగంలో మధులత895, సీనియర్ ఇంటర్ విభాగంలో 900 మార్కులకు పైబడి 41 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన్, సాయి విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, తులసీదాస్, కళాశాల బోధన బోధ నేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు. పండుగ వాతావరణం లో బాణాసంచా పేల్చి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## జనం మెచ్చిన పాలన..జగనన్న పాలన ..



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వడ్ర హొన్నూరు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి అందరినీ పలకరిస్తూ, ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. గడప దగ్గరకు సంక్షేమ పాలన అందాలి అంటే మరోసారి ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవాలని తెలిపారు."ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలను అందించి అభ్యర్థించారు. ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దామని. అన్ని వర్గాలకు మేలు చేసిన జగనన్నను రాబోయే ఎన్నికలలో మళ్ళీ గెలిపించాలని స్థానిక ప్రజలను మెట్టు గోవిందరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన కేజీబీవీ విద్యార్థినులు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ ఫలితాలలో అత్యధికంగా ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నాగరత్నబాయి తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 29 విద్యార్థినిలు పరీక్షలు రాయగా 25 మంది ఉత్తీర్ణత సాధించాలని పర్సంటేజ్ 86% అని కళాశాల అత్యధిక మార్కులు ఎం. జూలీ 440 గాను 381 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో కళాశాలలో 19 మంది పరీక్షలు రాయిగా 19 మంది ఉత్తీర్ణత సాధించారని ద్వితీయ సంవత్సరము నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో రక్షిత అనే విద్యార్థిని 908 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు.